Bhavani Publication Trust
https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు
The people's Verdict
తెలుగు జాతీయ దినపత్రిక

రిపోర్టర్లు కావలెను
అధునాతన సాంకేతికతతో..
ఎప్పటి వార్తలు అప్పుడు అందించేందేందుకు
మీ ముందుకు వచ్చిన
ప్రజా టెలివిజన్
యూట్యూబ్ చానల్‌లో పని చేయుటకు
రిపోర్టర్లు కావలెను. ఎలాంటి టార్గెట్లు ఉండవు.
నిత్యనూతనంగా వార్తలు, లైవ్‌లు అందించడమే మీ పని..
సంప్రదించండి: 8309979541, 9494659622
PRAJA TELEVISION
The People's Favour
మా యూట్యూబ్ చానల్‌ను
సపోర్ట్ చేయండి
8309979541
ప్రజా టెలివిజన్
తాజా వార్తలు, అప్‌డేట్,
లైవ్ ప్రోగ్రామ్‌ల కోసం లైక్, షేర్, సబ్‌స్క్రైబ్

సంపుటి : 25 | సంచిక : 170 | హైదరాబాద్ | శుక్రవారం 27 జూన్ 2025 | పేజీలు : 8 | వెల : రూ. 1/-
Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR

# నింగినంటిన సంబరం

## ఐఎస్ఎస్‌లో అడుగిడిన తొలి భారతీయుడు

- చరిత్ర సృష్టించిన శుభాంశు..
- నిల్చోవడం సులభంగా ఉంది
- తల భారంగా ఉంది..శుక్లా తొలి పలుకులు
- చిన్న పిల్లాడిలా నేర్చుకుంటున్నానని వ్యాఖ్య



**ప్రజాతీర్పు ప్రతినిధి, ఢిల్లీ**

గగనతలంలో భారత్ చరిత్ర లిఖించింది. అంతరిక్ష యాత్రలో సరికొత్త అధ్యాయానికి నాంది పలికింది. 140 కోట్ల మంది భారతీయుల ఆకాంక్షలు అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రాన్ని (ఐఎస్ఎస్) తాకాయి. భారత అంతరిక్ష చరిత్రలో ఐఎస్ఎస్‌ను చేరిన తొలి భారతీయుడిగా శుభాంశు శుక్లా రికార్డు సృష్టించారు. 39 ఏళ్ల శుక్లా.. గురువారం సాయంత్రం ఐఎస్ఎస్‌లోకి వెళ్లగానే దేశం మొత్తం విజయగర్వంతో ఉప్పొంగిపోయింది. సంబరాలు 'నింగి'నంటాయి. విజయవంతంగా అనుసంధానం: ఫాల్కన్-9 రాకెట్‌ద్వారా

- మిగతా 2వ పేజీలో



# రైతులకు బహుమతిగా పసుపు బోర్డు

## 29న అమిత్‌షా చేతుల మీదుగా ప్రారంభం

### కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వెల్లడి

**ప్రజాతీర్పు ప్రతినిధి, నిజామాబాద్**

పసుపు రైతుల జీవితాల్లో వెలుగులు నింపాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం నిజామాబాద్‌లో జాతీయ పసుపు బోర్డు ఏర్పాటు చేస్తోందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా ఈ నెల 29న ప్రధాన కార్యాలయాన్ని ప్రారంభిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక పాలిటెక్నిక్ కళాశాలలో జరిగే రైతుసభ ఏర్పాట్లను గురువారం ఎంపీ ధర్మపురి అర్వింద్, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ తదితరులతో కలిసి పరిశీలించారు. కిషన్‌రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ.. "మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ ప్రభుత్వాలు పసుపు బోర్డు మంజూరు చేయాలని కేంద్రాన్ని అడిగాయి. అయినా ప్రధాని మోదీ నిజామాబాద్‌కే కేటాయించారు. ఇది జిల్లా రైతులకు గొప్ప బహుమతి. బోర్డుకు ఇక్కడి రైతుబిడ్డ పల్లె గంగారెడ్డినే ఛైర్మన్‌గా నియమించాం. దేశంలో పసుపు ఉత్పత్తి పెరిగేలా, దేశానికి అంతర్జాతీయ స్థాయి ఖ్యాతి దక్కేలా కేంద్ర మంత్రి పీయూష్ గోయల్‌తో కలిసి కార్యాచరణ రూపొందిస్తాం' అని అన్నారు. రాష్ట్రంలో ఫోన్ ట్యాపింగ్ కేసును సీబీఐకి అప్పగించాలన్నదే భాజపా

- మిగతా 2వ పేజీలో



## డ్రగ్స్ పట్టుబడితే

# విద్యాసంస్థలపైనా కేసులు

- స్కూళ్లు, కళాశాలల దగ్గర గంజాయి చాక్లెట్ల సంస్కృతేంటి?
- చదువులు చెప్పడంతోనే యాజమాన్యాల బాధ్యత తీరిపోదు
- పిల్లల్లో వ్యసనాలను కనిపెట్టాలి
- ఎవరైనా మాదకద్రవ్యాలతో రాష్ట్రంలోకి రావాలంటే భయపడాలి: రేవంత్‌రెడ్డి

రాబోయే రోజుల్లో కళాశాలలు, పాఠశాలల ప్రాంగణాల్లో మాదకద్ర వ్యాలు పట్టుబడితే యాజమాన్యాల మీద కేసులు పెట్టాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఫీజులు వసూలు చేయడం తప్ప.. పిల్లల బాధ్యత తమది కాదని విద్యాసంస్థలు భావిస్తే కుదరదని స్పష్టం చేశారు. స్కూళ్లు, కళాశాలల దగ్గర కిరాణా దుకాణాల్లో గంజా యి చాక్లెట్లు విక్రయించే సంస్కృతి కనిపిస్తోందని, అలాంటి వాతావరణం ఉంటే విద్యార్థులు వెంటనే పోలీసులకు సమాచారమి వ్వాలని సూచించారు.

# ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు ఊరట

## రూ.180 కోట్ల వైద్య బిల్లుల విడుదల

### 26,519 మంది ఉద్యోగులు, పింఛనుదారులకు లబ్ధి

### ఉద్యోగులు, ప్రభుత్వం ఒక ఆదర్శ కుటుంబమన్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్**



ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు ఊరటనిచ్చేలా.. పెండింగ్‌లో ఉన్న మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లులను ప్రభుత్వం గురువారం విడుదల చేసింది. ఈ మేరకు మొత్తం రూ. 180.38 కోట్లను డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క విడుదల చేశారు. ఈ నిర్ణయంతో 26,519 మంది ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు ఊరట కలిగింది. తొమ్మిది రోజుల వ్యవధిలోనే రూ.9 వేల కోట్ల రైతు భరోసా నిధులను జమ చేసి రికార్డు సృష్టించిన ప్రజా ప్రభుత్వం.. మరుసటి రోజే ఉద్యోగుల వైద్య ఖర్చుల బిల్లులను కూడా విడుదల చేసి చిత్తశుద్ధిని నిరూపించుకుందని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఒక ప్రకటనలో తెలిపారు. "ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు రెండు డీఏలు విడుదల చేయాలని ఈ నెల 13న ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో 3.50 లక్షల మంది ఉద్యోగులు, మూడు లక్షల మంది పెన్షనర్లకు ఆర్థిక ప్రయోజనం చేకూరింది. ఒక డీఏకు ఏటా ప్రభుత్వ ఖజానాపై రూ.2,400 కోట్ల ఆర్థికభారం పడుతున్నా.. ఉద్యోగుల సంక్షేమమే ధ్యేయంగా భావించి ప్రభుత్వం డీఏల విడుదలకు చొరవ చూపింది. ఉద్యోగులు, పెన్షనర్లు గత 27 నెలలుగా వైద్య ఖర్చుల బిల్లుల కోసం ఎదురుచూస్తున్నారు. తీవ్ర

- మిగతా 2వ పేజీలో

# తెగిన జూరాల గేట్ల తాళ్లు

## ముందస్తు వరదతో వెలుగులోకి

- 8 గేట్ల రోప్‌ల మార్పిడికి ఫిబ్రవరిలో నిధుల మంజూరు
- నాలుగు గేట్లకు మార్పిడి పూర్తి
- 12వ గేట్ నుంచి లీకవుతున్న నీళ్లు
- ప్రాజెక్టు నిర్వహణపై కొన్నేళ్లుగా నీలినీడలు

ఇందిరా ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టులో నాలుగు గేట్ల ఇనుప తాళ్లు (రోప్‌లు) తెగిపోయాయి. మొత్తం 67 రేడియల్ గేట్లు ఉండగా.. ఎనిమిది గేట్ల రోప్‌లు నీటి తాకిడితో తుప్పుపట్టాయి. వీటిలో నాలుగింటిని ఇటీవలే మార్చారు.



**ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్**

8, 12, 19, 27 గేట్ల రోప్‌లు మార్చాల్సి ఉండగా.. ఈలోపే తెగిపోయాయి. కృష్ణా నదికి ముందస్తు వరద నేపథ్యంలో ఈ విషయం వెలుగుచూసింది. ప్రస్తుతం 12వ నంబరు గేటు నుంచి నీళ్లు లీకవుతున్నాయి. మరికొన్ని గేట్ల రబ్బరు సీళ్లు దెబ్బతిన్నాయి. ప్రస్తుతం ఈ ప్రాజెక్టుకు లక్ష క్యూసెక్కుల ప్రవాహం వస్తోంది. 12 గేట్ల ద్వారా అంతే మొత్తాన్ని దిగువకు విడుదల చేస్తున్నారు. 2009లో ఈ ప్రాజెక్టు నుంచి గరిష్ఠంగా 12 లక్షల క్యూసెక్కుల వరద దిగువకు వెళ్లింది. ఈ నేపథ్యంలో ఇప్పటికిప్పుడు బ్యారేజీకి వచ్చిన ప్రమాదమేదీ లేకపోయినా.. వెంటనే పునరుద్ధరణ పనులు చేపట్టాల్సి ఉంది. జూరాల ప్రాజెక్టు 1997లో వినియోగంలోకి వచ్చింది. ప్రాజెక్టు గేట్లు తుప్పు పట్టిన విషయం 2019లో వెలుగులోకి

- మిగతా 2వ పేజీలో



# నేడు పూరీ జగన్నాథుని రథయాత్ర



జగన్నాథుని విశ్వప్రసిద్ధ రథయాత్ర ఒడిశాలోని పూరీలో శుక్రవారం (27న) నిర్వహించనున్నారు. ఈ వేడుకలో 12 లక్షల మందికి పైగా భక్తులు పాల్గొంటారన్న అంచనాతో అధికార యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేసింది. భద్రతకు ప్రాధాన్యమిచ్చిన ప్రభుత్వం తొలిసారిగా 275 ఏఐ కెమెరాలు, డ్రోన్ల ద్వారా రద్దీ నియంత్రణకు ఏర్పాట్లు చేసింది. దీనికితోడు 10 వేల మంది జవాన్లను నియమించింది. భూతల, జల, వాయుమార్గాలపై గట్టి నిఘా ఉంచినట్లు డీజీపీ యోగేష్ బహదూర్ ఖురానియా గురువారం పూరీలో విలేకర్లకు చెప్పారు. రథయాత్రకు సంబంధించి జగన్నాథుని నందిఘోష్, బలభద్రుని తాళధ్వజ, దేవీ సుభద్ర దర్పదళన్ రథాలు అందంగా ముస్తాబయ్యాయి. శ్రీక్షేత్రంలోని గర్భగుడిలో భక్తులకు నేత్రపర్వం చేసే ముగ్గురు మూర్తులు పెంచిన తల్లి గుండిచాదేవి ఆలయానికి చేరుకోవడం ఆనవాయితీ. భారతదేశంలోని ప్రముఖ పుణ్యక్షేత్రాల్లో రథయాత్రల్లో ఉత్సవ విగ్రహాలను ఊరేగిస్తారు. పూరీలో దీనికి భిన్నంగా మూల(దారు) విగ్రహాలనే రథాలపై ఉంచి యాత్ర నిర్వహించడం విశేషం. ఈ వేడుకను దృష్టిలో పెట్టుకుని ఈస్ట్‌కోస్ట్ రైల్వే యంత్రాంగం ప్రత్యేకరైళ్లు నడిపిస్తోంది.

# రైలు పట్టాలపై.. కారుతో యువతి హల్‌చల్

## ఏడు కిలోమీటర్ల దూరం వేగంగా దూసుకెళ్తూ హడలెత్తించిన వైనం

- రైల్వే అధికారుల అప్రమత్తతతో తప్పిన ముప్పు
- కుంగుబాటుతో ఆత్మ హత్యాయత్నం చేసినట్లు ప్రాథమికంగా నిర్ధారణ
- ఎర్రగడ్డ ఆసుపత్రికి తరలింపు



**చేవెళ్ల గ్రామీణం:** మానసిక స్థితి సరిగాలేని యువతి రైలు పట్టాలపై కారుతో వేగంగా దూసుకెళ్తూ హల్‌చల్ చేసిన ఉదంతం కలకలం సృష్టించింది. రైల్వే సిబ్బంది ఉన్నతాధికారులను అప్రమత్తంచేయడం, వారు ఆ మార్గంలో రైళ్ల రాకపోకలను నిలిపేయడంతో పెను ప్రమాదం తప్పింది. ఈ కారణంగా దాదాపు రెండు గంటలపాటు రైళ్ల రాకపోకలకు అంతరాయం కలిగింది. స్థానికులు, రైల్వే పోలీసుల కథనం ప్రకారం..ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రం లఖ్‌నవూకు చెందిన 34 ఏళ్ల వోమిక సోని హైదరాబాద్ నార్సింగి పరిధి గౌలిగూడలోని హోటల్‌లో నివాసం ఉంటోంది. గురువారం పెంపుడు కుక్కను నార్సింగి పోలీస్‌స్టేషన్ సమీపంలో వదిలేసిన ఆమె.. తన కారులో

- మిగతా 2వ పేజీలో

# డ్రగ్స్ పట్టుబడితే విద్యాసంస్థలపైనా కేసులు

ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్

అంతర్జాతీయ డ్రగ్స్ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మాదాపూర్ శిల్పకళావేదికలో తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. సినీ నటులు రామ్‌చరణ్, విజయ్ దేవరకొండతో కలిసి శిల్పకళావేదికలో ఏర్పాటు చేసిన ప్రదర్శనను వీక్షించిన అనంతరం సీఎం మాట్లాడుతూ.. "తల్లిదండ్రులు ఉద్యోగాల్లో తలమునకలై విద్యాసంస్థలపై నమ్మకంతో రూ.లక్షలు చెల్లించి పిల్లల్ని చేర్పిస్తున్నారు. పిల్లలు ఎక్కువ సమయం విద్యాసంస్థల్లోనే గడుపుతున్నారు. అందుకే చదువు చెప్పడంతోనే యాజమాన్యం బాధ్యత అయిపోదు. పిల్లల్లో వచ్చే మార్పులు, వారు ఎలాంటి వ్యసనాలకు లోనవుతున్నారో పర్యవేక్షించాల్సిన సామాజిక బాధ్యత విద్యాసంస్థలపై ఉంది. విద్యార్థుల ప్రవర్తనలో వచ్చే మార్పుల్ని గమనించడానికి మానసిక నిపుణుల్ని నియమించుకోవాలి.

ఉద్యమ స్ఫూర్తితో ముందుకెళ్లాల్సిన తెలంగాణ.. డ్రగ్స్ మహమ్మారికి బలి కాకూడదు. రాష్ట్రంలోని పాఠశాలలు, కళాశాలలు, యూనివర్సిటీల వరకూ విద్యార్థులు గంజాయి, డ్రగ్స్‌కు బానిసలవుతుంటే చూస్తూ ఊరుకుందామా? దీన్ని నిర్మూలించడానికి సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన మరుక్షణమే.. మాదకద్రవ్యాల మాఫియా వెన్ను విరుస్తామని స్పష్టంగా చెప్పాను. మాదకద్రవ్యాలతో ఎవరైనా ఈ రాష్ట్ర సరిహద్దుల్లో కాలుపెట్టాలంటే భయపడేలా పనిచేయాలని పోలీసులకు ఆదేశాలిచ్చా. అవసరమైతే సరిహద్దులు దాటి వారి వెన్ను విరచాలని స్పష్టంగా చెప్పా. డ్రగ్స్ నియంత్రణ బాధ్యత కేవలం ప్రభుత్వానిది మాత్రమే కాదు. ఈ దేశాన్ని ఎదుర్కోలేమని భావించే శత్రువులు గంజాయి, డ్రగ్స్‌తో యువతను నిర్వీర్యం చేసే ప్రమాదముంది. ఒకప్పుడు భారత స్వాతంత్ర్యోద్యమం, ఆ తర్వాత యుద్ధంలో దేశ రక్షణకు ఉక్కు కవచంగా నిలిచిన పంజాబ్ యువత ఇప్పుడు డ్రగ్స్ మహమ్మారితో పూర్తిగా నిర్వీర్యమైంది. అక్కడి కుటుంబాలు అంతులేని దుఃఖంలో మునిగిపోతున్నాయి. తెలంగాణకు అలాంటి పరిస్థితి రానివ్వకుండా అందరం అప్రమత్తమవ్వాలి. తెలంగాణ అంటే ఒక ఐటీ, ఫార్మా హబ్.. ఈ రాష్ట్రం గంజాయికి అడ్డాగా మారితే మనమంతా విఫలమైనట్లే. అందుకే మనమంతా అప్రమత్తమై పోలీసింగ్ చేసినప్పుడే వాటిని నియంత్రించగలం. పాఠశాలలు, కళాశాలల్లో మాదకద్రవ్యాలకు సంబంధించి సమాచారముంటే విద్యార్థులే పోలీసులకు ఉప్పందించండి. నో డ్రగ్స్‌కు మీరే వారధులుగా మారి 1908 టోల్‌ఫ్రీ నంబరుకు చెప్పండి" అని ముఖ్యమంత్రి సూచించారు.

సినీ నటుడు రామ్‌చరణ్ నా కళ్ల ముందే పాఠశాలకు వెళ్లారు. ఇప్పుడు నిజమైన స్టార్‌గా చిత్రపరిశ్రమలో రాణిస్తున్నారు. ఆయన నటించిన ఆర్ఆర్ఆర్ చిత్రం ఆస్కార్ అవార్డు పొందింది. ఆయన తండ్రి చిరంజీవి ఎంతో కష్టపడి దేశం గర్వించదగ్గ మహానటుడిగా గుర్తింపు పొందారు. 50 ఏళ్ల నిరంతర శ్రమతో ఎదిగారు. ఎన్ని కష్టాలు, అవమానాలు ఎదురైనా ఆయన కుంగిపోలేదు. భయపడి మాదకద్రవ్యాలు, వ్యసనాలకు బానిస కాలేదు. ధైర్యంగా నిలబడి రాణించారు. నటులు సినిమాల్లో పోషించే పాత్రలను కాదు.. వారి జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలి. నేను నల్లమల అడవుల నుంచి జడ్పీటీసీ సభ్యుడు, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే, ఎంపీ, పీసీసీ అధ్యక్షుడు.. ఇలా ఒక్కో అడుగు వేసుకుంటూ 16 ఏళ్లలో ముఖ్యమంత్రి స్థాయికి వచ్చా. మా పాలమూరు జిల్లా నుంచి వచ్చిన నటుడు విజయ్ దేవరకొండ ఎంతో మంది ప్రజల అభిమానం పొందారు. కష్టం, నిబద్ధత లేకుండా ఈ స్థాయికి రాలేరు. అందుకే తెలంగాణ యువత ప్రపంచంతో పోటీపడాలనే ఉద్దేశంతో ఏ రాష్ట్రానికి లేని తరహాలో స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేశాం. రాబోయే రోజుల్లో ప్రపంచ దేశాలు క్రీడల శిక్షణ కోసం హైదరాబాద్‌కు రావాలనే రీతిలో క్రీడా విధానం తెచ్చాం. ప్రపంచంతో పోటీపడాలనే ఉద్దేశంతో తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ తీసుకురావాలని నిర్ణయించాం. క్రీడల్లో రాణించడమే కాదు.. పదేళ్లలో ట్రిలియన్ డాలర్లు, 22 ఏళ్లలో మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చేయాలని ప్రణాళిక రూపొందించాం.

తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరోను ఇకపై 'ఈగల్' (ఎలైట్ యాక్షన్ గ్రూప్ ఫర్ డ్రగ్ లా ఎన్‌ఫోర్స్‌మెంట్)గా పిలవాలని నిర్ణయించుకున్నాం. గద్ద ఆకాశంలో 20- 30 వేల అడుగుల ఎత్తులో ఎగిరినా.. నేల మీదున్న లక్ష్యాన్ని నిశితంగా గమనిస్తుంది. దాని సక్సెస్ రేటు 100 శాతం. అందుకే 'ఈగల్' అని పేరు పెట్టాం. ఈ మధ్యకాలంలో గద్దలకు యాంటీ డ్రోన్ శిక్షణ ఇస్తున్నాం. ఎక్కడైనా వీవీఐపీలు ఉన్న ప్రాంతంలో డ్రోన్‌లు ఎగరేస్తే అవి గుర్తిస్తాయి. అదే తరహాలో.. రాష్ట్రంలో ఎక్కడ గంజాయి పండించినా 'ఈగల్' విభాగం తన నిఘాతో కనిపెడుతుంది. తెలంగాణలోని 1.5 కోట్ల ఎకరాల సాగుభూముల్లో ఎక్కడ గంజాయి మొక్క పెరిగినా గుర్తిస్తుంది. సరిహద్దుల్లోకి డ్రగ్స్ రవాణాను నిశితంగా గమనిస్తుంది" అని సీఎం పేర్కొన్నారు.

### డ్రగ్స్ తీసుకుంటే పరిశ్రమ నుంచి నిషేధం: టీఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు

తెలుగు చిత్రపరిశ్రమకు చెందిన వారెవరైనా డ్రగ్స్ తీసుకుంటే వారిపై నిషేధం విధించేలా చర్యలు తీసుకుంటామని టీఎఫ్‌డీసీ ఛైర్మన్, సినీ నిర్మాత దిల్‌రాజు పేర్కొన్నారు. "చిత్ర పరిశ్రమకు చెందినవారు డ్రగ్స్ తీసుకుంటే బహిష్కరించాలని మలయాళ సినీ ఇండస్ట్రీ ఒక నిర్ణయం తీసుకుంది. ఇక్కడ కూడా డ్రగ్స్ తీసుకున్న వారిని తెలుగు చిత్రం పరిశ్రమ నుంచి నిషేధించినప్పుడు ప్రజల్లోకి ఒక సందేశం వెళ్తుంది. తెలుగు సినిమాల్లో కూడా ఇది పాటించేలా చేస్తాం. డ్రగ్స్ నిర్మూలన మన కర్తవ్యం. అప్పుడే మన రాష్ట్రం డ్రగ్స్ రహితంగా మారుతుంది" అని పేర్కొన్నారు.

### మన భవిష్యత్తును రక్షించుకుందాం: రామ్‌చరణ్

నా చిన్నప్పుడు పాఠశాలల బయట గోలీ సోడాలు, తినుబండారాలు విక్రయించే బండ్లు ఉండేవి. ప్రస్తుతం అలాంటి బండ్లు మాదకద్రవ్యాలు అమ్మే ప్రాంతాలుగా మారుతున్నాయి. డ్రగ్స్ నిర్మూలన కోసం ప్రతి ఒక్కరూ సైనికుడిలా మారాలి. "కొన్నేళ్ల క్రితం పాఠశాలల సమీపంలో పిల్లలకు ఐస్‌క్రీమ్‌లో మత్తు పదార్థాలు కలిపి ఇస్తున్నట్లు తెలిసి తల్లిదండ్రులు పెద్ద ధర్నాకు దిగారు. ఈ స్థితిలో పిల్లల్ని బయటకు పంపించాలంటేనే భయమేస్తోంది. మన భవిష్యత్తును, కుటుంబాన్ని, స్నేహితులను, పాఠశాలను రక్షించుకుందాం.

### అమెరికా పరిస్థితి ఏంటో చూస్తున్నాం: విజయ్

డ్రగ్స్ దేశ యువతని నిర్వీర్యం చేస్తాయి. ఎంతో అభివృద్ధి చెందిన అమెరికా పరిస్థితి ఏంటో చూస్తున్నాం. ఒక్కసారి డ్రగ్స్ తీసుకుని చూద్దామనే ఆలోచనే రానివ్వకూడదు. జీవిత లక్ష్యం కోసం శ్రమించాలి. స్నేహితులు, సహచరుల ప్రవర్తన, చర్యలతో మనం ప్రభావితమవుతాం. దేశం అభివృద్ధి చెందాలంటే యువతే కీలకం. మాదకద్రవ్యాలకు ప్రతి ఒక్కరూ దూరంగా ఉండాలి.

# రైలు పట్టాలపై.. కారుతో యువతి హల్‌చల్

(మొదటి పేజీ తరువాయి)

ఉదయం 6.50 గంటల ప్రాంతంలో రంగారెడ్డి జిల్లా పరిధి శంకర్‌పల్లి వైపు వచ్చింది. కొండకల్ సమీపంలో రైలు పట్టాలపైకి కారును ఎక్కించింది. అనంతరం వేగంగా వికారాబాద్ వైపు సుమారు ఏడు కిలోమీటర్ల దూరం పట్టాలపైనే ప్రయాణించింది. అక్కడి రైల్వే సిబ్బంది ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వడంతో..వారు అప్రమత్తమయ్యారు. ఆ మార్గంలో రైళ్లు రాకుండా చర్యలు చేపట్టడంతో ప్రమాదం తప్పింది. శంకర్‌పల్లి శివారు వద్ద స్థానికులు పట్టాలపై దూసుకెళ్తున్న కారును ఆపే ప్రయత్నం చేశారు. ఈలోగా మలుపులో కారు ఆగిపోవడంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు.

### తల్లిదండ్రులు సహకరించడంలేదు.. ఆత్మహత్య చేసుకోవాలనుకున్నా

ఆగిన తర్వాత కారులోంచి బయటకు వచ్చేందుకు యువతి నిరాకరించింది. ఎంతకీ కారు దిగకపోవడం, కారు పట్టాలపై నిలిచి ఉండటంతో సహనం కోల్పోయిన వారు..అద్దాలు పగలగొట్టి బలవంతంగా ఆమెను బయటకు తీశారు. ఈ క్రమంలో ఆమె పెనుగులాడిందని, తన వద్ద ఉన్న కత్తి చూపిస్తూ బెదిరింపులకు పాల్పడిందని స్థానికులు తెలిపారు. ఈలోపు అక్కడికి చేరుకున్న స్థానిక పోలీసులు ఆమెను అదుపులోకి తీసుకుని శంకర్‌పల్లి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. 'యువతి డ్రగ్స్ వినియోగించిందా అనే అనుమానంతో రక్త నమూనాలు సేకరించాం. విచారణలో పొంతనలేని సమాధానాలు చెబుతుండటంతో చేవెళ్ల ప్రభుత్వాసుపత్రికి తరలించాం. వైద్య పరీక్షలకు ఆమె సహకరించలేదు. గంట తర్వాత సాధారణ స్థితికి వచ్చింది. తల్లిదండ్రులు తనకు ఆర్థికంగా సహకరించటం లేదని, మానసికంగా కుంగిపోయానని, అందుకే రైలు పట్టాలపైకి వెళ్లి.. ఆత్మహత్యకు యత్నించానని తెలిపింది' అని పోలీసులు వెల్లడించారు.

### భర్తతో విడిపోయింది.. ఉద్యోగం పోయింది..

కారులోని పత్రాల ఆధారంగా పోలీసులు యువతి తల్లిదండ్రులకు సమాచారమిచ్చారు. 'వివాహం జరిగిన కొద్ది రోజులకే భర్తతో విడిపోయింది. హైదరాబాద్‌లో ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీలో పనిచేస్తుండేది. ఇటీవల సంస్థ ఉద్యోగం నుంచి తొలగించడంతో మాపై ఆధారపడుతోంది. కొంతకాలంగా మానసిక స్థితి సరిగా లేదు. అందుకే అలా ప్రవర్తిస్తోంది' అని యువతి తల్లిదండ్రులు తెలిపినట్టు పోలీసులు వెల్లడించారు. స్థానిక పోలీసుల సమాచారం మేరకు ఆర్పీఎఫ్ ఏసీపీ దల్వారా, సీఐలు రవిబాబు, శ్రీకాంత్ చేవెళ్ల ప్రభుత్వాసుపత్రిలో యువతిని విచారించారు. జీవితంపై విరక్తితో ఆమె ఆత్మహత్యకు యత్నించిందని, ఈ మేరకు కేసు నమోదు చేశామని తెలిపారు. అనంతరం యువతిని వైద్య పరీక్షల నిమిత్తం



తొలుత ఉస్మానియా ఆసుపత్రికి, అక్కణ్నుంచి ఎర్రగడ్డలోని మానసిక చికిత్సాలయానికి తరలించినట్టు చెప్పారు.

# నింగినంటిన సంబరం

(మొదటి పేజీ తరువాయి)

భారత కాలమానం ప్రకారం.. బుధవారం మధ్యాహ్నం 12.01 గంటలకు బయలుదేరిన డ్రాగన్ వ్యోమనౌక 'గ్రేస్'.. గురువారం సాయంత్రం 400 కిలోమీటర్ల ఎత్తున ఉన్న అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం వద్దకు చేరింది. సరిగ్గా సాయంత్రం 4.15 గంటలకు అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంతో డాకింగ్ ప్రక్రియ పూర్తయింది. దీనికి రెండు గంటల కంటే తక్కువ సమయమే తీసుకుంది. అంతరిక్ష కేంద్రానికి చేరడానికి 14 నిమిషాల ముందు సరిగ్గా 4.01 గంటలకు ఐఎస్ఎస్ హార్మనీ మాడ్యూల్‌తో ఉత్తర అట్లాంటిక్ సముద్రంపై ఉండగా సాఫ్ట్ క్యాప్చర్ లక్ష్యాన్ని వ్యోమనౌక సాధించింది.

### 30 నిమిషాల ముందే..

డాకింగ్ ప్రక్రియకు ముందు తొలుత ఫేజింగ్ దశ సాగింది. ఇందులో 16 డ్రాకో థ్రస్టర్లు ప్రజ్వరిల్లి.. డ్రాగన్ వ్యోమనౌక కక్ష్యను పెంచాయి. తద్వారా అది ఐఎస్ఎస్ ఉన్న కక్ష్యకు చేరువైంది.

తదుపరి దశలో డ్రాగన్.. ఐఎస్ఎస్‌కు 2.5 కిలోమీటర్ల దిగువన, 7 కిలోమీటర్ల దూరానికి చేరుకుంది. ఈ దశలో ఇంజిన్ 90 సెకన్లపాటు మండిన తర్వాత అంతరిక్ష కేంద్రానికి మరింత చేరువైంది.

ముందు దశలన్నీ అత్యంత కచ్చితత్వంతో సాగడం వల్ల 220 మీటర్లు (వే పాయింట్-1), 20 మీటర్ల (వే పాయింట్-2) దూరంలో చేపట్టాల్సిన విన్యాసాల అవసరం తప్పింది. దీంతో డ్రాగన్ ప్రయాణం దాదాపు 30 నిమిషాలపాటు తగ్గింది.

చివర్లో డ్రాగన్ వ్యోమనౌక.. ఐఎస్ఎస్‌కు 20 మీటర్ల దూరంలోకి వెళ్లింది. లేజర్ ఆధారిత సెన్సర్లు, కంప్యూటర్ గణాంకాలు, కెమెరాలతో అత్యంత కచ్చితత్వంతో అంతరిక్ష కేంద్రంలోని హార్మనీ మాడ్యూల్‌కు సంబంధించిన డాకింగ్ పోర్ట్ దగ్గరకు వచ్చింది.

ఐఎస్ఎస్‌కు మరింత చేరువయ్యాక 'సాఫ్ట్ క్యాప్చర్' జరిగింది. ఫలితంగా రెండు వ్యోమనౌకలు అనుసంధానమయ్యాయి. అనంతరం హార్డ్ మేటింగ్ ప్రక్రియ జరిగింది. ఇందులో ఐఎస్ఎస్, డ్రాగన్ వ్యోమనౌక.. 12 జతల హుక్‌లతో పరస్పరం దృఢంగా అనుసంధానమయ్యాయి. రెండింటి మధ్య కమ్యూనికేషన్, పవర్ లింక్‌లు ఏర్పడ్డాయి.

డాకింగ్ పూర్తయ్యాక.. లీకేజీ తనిఖీలు, ప్రెజరైజేషన్ ప్రక్రియల అనంతరం ఐఎస్ఎస్‌లోని ఏడుగురు సిబ్బంది.. 5.44 కల్లా హ్యాచ్ ఓపెనింగ్ ప్రక్రియను పూర్తి చేశారు. ఆ వెంటనే 5.53కు యాక్సియం-4 మిషన్ కమాండర్ పెగ్గీ విట్సన్ ఐఎస్ఎస్‌లోకి అడుగుపెట్టారు. ఆమె వెంటే గ్రూప్ కెప్టెన్, భారతీయ ఫైటర్ పైలట్ శుభాంశు శుక్లా.. సరికొత్త చరిత్రను లిఖిస్తూ ఐఎస్ఎస్‌లో ప్రవేశించారు.

ఆ తర్వాత మిషన్ స్పెషలిస్టులు.. పోలండ్‌కు చెందిన ఇంజినీరు స్లావోస్జ్ ఉజ్నాన్స్‌కి-విస్నియెస్కీ, హంగరీకి చెందిన మెకానికల్ ఇంజినీరు టిబర్ కపు ఐఎస్ఎస్‌లోకి అడుగుపెట్టారు. వారంతా కరచాలనాలతో, కౌగిలింతలతో ఆనందాన్ని పంచుకున్నారు.

### అయామ్ ఆస్ట్రోనాట్ 634'

అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి చేరుకున్న వెంటనే శుభాంశు శుక్లాకు మిషన్ కమాండర్ పెగ్గీ విట్సన్.. ఆస్ట్రోనాట్ పిన్‌ను అందజేశారు. అనంతరం శుక్లా.. స్పందించారు. 'అయామ్ ఆస్ట్రోనాట్ 634. ఇక్కడ ఉండటం గర్వకారణం. మీ ప్రేమ, ఆశీస్సులతో నేను ఐఎస్ఎస్‌కు చేరుకున్నా. ఇక్కడ నిల్చోవడం సులభంగా ఉంది. కానీ తల కొంచెం భారంగా ఉంది. కొంత ఇబ్బందులను ఎదుర్కొంటున్నా. కానీ అవన్నీ చిన్నవే. రానున్న 14 రోజుల్లో శాస్త్రీయ ప్రయోగాలు చేస్తాం. భూమిపై ఉన్న వారితో మాట్లాడతాం. మీతో మాట్లాడుతూ ఉంటా. ఈ ప్రయాణాన్ని ఉత్తేజభరితం చేద్దాం. నాతోపాటు మువ్వన్నెల జెండాను, మీ అందరి ఆకాంక్షలను మోసుకెళ్లా. రానున్న 14 రోజులు ఉత్తేజభరితంగా ఉంటాయి. ఐఎస్-ఎస్‌కు ప్రయాణం అద్భుతంగా ఉంది. ఇక్కడి సిబ్బంది మమ్మల్ని స్వాగతించిన తీరు అమోఘం. ఐఎస్ఎస్‌లోకి ప్రవేశించిన నిమిషం.. నేను ఇక్కడి సిబ్బందిని కలుసుకున్న క్షణం.. నన్ను ఉద్విగ్నతకు గురిచేశాయి. ఐఎస్ఎస్ తలుపులు తెరుస్తుంటే మీ ఇంటి డోర్లు తెరుస్తున్నట్లు అనిపించింది. ఇక్కడికి వచ్చే ముందు నేను ఊహించిన దానికన్నా బాగుంది. అందరికీ ధన్యవాదాలు. ఇది అద్భుతంగా ఉంటుందని భావిస్తున్నా' శుభాంశు పేర్కొన్నారు.

### 'చిన్న పిల్లాడిలా నేర్చుకుంటున్నా..'

అంతరిక్ష ప్రయాణంలో ఉండగా.. శుభాంశు శుక్లా ఒక వీడియోను విడుదల చేశారు. భారరహిత స్థితిలో జీవించడాన్ని చిన్న పిల్లాడిలా నేర్చుకుంటున్నానని అందులో తెలిపారు. రోదసిలోని శూన్యంలో ప్రయాణించడం అద్భుతంగా ఉందని పేర్కొన్నారు. '30 రోజుల క్వారంటైన్ తర్వాత.. ఎలాగైనా రోదసి ప్రయాణం చేయాల్సిందేనన్న పట్టుదల నాలో పెరిగింది. ఆ సమయంలో ఉద్విగ్నత, ఇతర అంశాలు నాకు చాలా దూరంగానే ఉన్నాయి' అని శుభాంశు వివరించారు.

ప్రయోగం సమయంలో తీవ్రస్థాయి గురుత్వాకర్షణ బలాలను ఎదుర్కొన్నప్పుడు సీట్లో నుంచి తోసేసినట్లు ఉందని శుక్లా తెలిపారు. ప్రయాణం ప్రారంభమయ్యాక కొత్తగా అనిపించిందని వెల్లడించారు. ఆ తర్వాత అంతా నిశ్శబ్దంగా మారిపోయిందని, గాలిలో తేలుతున్నట్లు అనిపించిందని వివరించారు. ప్రయోగం ప్రారంభమయ్యాక తాను చాలాసేపు నిద్రపోయానని తోటి వ్యోమగాములు చెప్పారని తెలిపారు. పరిసరాలను చూస్తూ మైమరచిపోయానని వెల్లడించారు.

వ్యోమనౌక అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి చేరడం, అందులోకి వ్యోమగాములు అడుగుపెట్టడాన్ని శుభాంశు శుక్లా తల్లిదండ్రులు, సతీమణి, కుటుంబ సభ్యులు, స్థానికులు.. లఖ్‌నవూలోని సిటీ మాంటిస్సోరి పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వీక్షించారు.

యాక్సియం-4 మిషన్‌లో 'ఐదో వ్యోమగామి'గా వెళ్లిన జాయ్ అనే హంస బొమ్మ.. వ్యోమనౌకలో భారరహిత స్థితికి వెళ్లగానే వ్యోమగాముల ముందు తేలియాడుతూ కనిపించింది. ఇది భారరహిత దశకు సూచిక. ఈ బొమ్మను శుభాంశు కుమారుడు కియాశ్ శుక్లాకు ఇష్టమైన వన్యప్రాణుల నేపథ్యంలో రూపొందించారు.



# తెగిన జూరాల గేట్ల తాళ్లు

(మొదటి పేజీ తరువాయి)

వచ్చింది. కొన్ని గేట్ల నుంచి లీకేజీలు వెలుగుచూశాయి. 2021లోనూ లీకేజీలు పెద్ద ఎత్తున కనిపించాయి. అయితే, ఈ ప్రాజెక్టు నిర్వహణ విషయంలో నీటిపారుదలశాఖ మొదటి నుంచీ ఉదాసీన వైఖరి ప్రదర్శిస్తోంది. మరమ్మతులకు రూ.19 కోట్లతో 2018లో ప్రతిపాదనలు రూపొందించారు. 2019, 2020లోనూ ప్రతిపాదనలు ప్రభుత్వానికి చేరినా నిధులు రాలేదు. ఈ క్రమంలో మరమ్మతులపై అధ్యయనానికి నీటిపారుదల శాఖ రెండు కమిటీలను ఏర్పాటు చేసింది. ఆ కమిటీలు రూ.12.50 కోట్లు అవసరమని తేల్చాయి. చివరికి 2022లో రూ.11 కోట్లతో పనులు పూర్తిచేయాలని నిర్ణయించి టెండర్లు పిలిచారు. ఆనకట్ట, గేట్లపై సాండ్ బ్లాస్టింగ్, రంగులు వేయడం... బేరింగ్‌లు, రబ్బరు సీళ్ల మార్పిడి, రోప్‌ల పునరుద్ధరణ తదితర పనులు చేయాల్సి ఉంది. ఈ పనులు ప్రారంభమైనా పురోగతి లేదు. ఈ క్రమంలో అత్యవసరంగా రోప్‌లు మార్చాల్సిన 8 గేట్లకు సంబంధించి ప్రతిపాదనలను ఈ ఏడాది ఫిబ్రవరిలో సర్కిల్ కార్యాలయం ప్రభుత్వానికి పంపగా రూ.కోటి మంజూరయ్యాయి. ప్రస్తుతం ఆ నిధులతో రోప్‌ల మార్పిడి చేపడుతున్నారు.

### గ్యాంటీ క్రేన్‌తో సమస్యలు..

కృష్ణా నదిపై తెలంగాణలో మొదటి ప్రాజెక్టు జూరాల. ఏటా దాదాపు వెయ్యి టీఎంసీల వరద ఈ ప్రాజెక్టు గేట్లు దాటి దిగువకు వెళుతోంది. ప్రాజెక్టు నిల్వ సామర్థ్యం 9.66 టీఎంసీలు. వరదల సమయంలో గేట్లను తెరవడం, తగ్గుముఖం పట్టాక మూసివేయడానికి ఆనకట్టపై గ్యాంటీ క్రేన్ ఏర్పాటు చేశారు. ఈ క్రేన్‌ను నడిపించే విద్యుత్ మోటార్‌ను తగిన సామర్థ్యంతో ఏర్పాటు చేయకపోవడం, క్రేన్ ట్రాక్ కూడా సక్రమంగా లేకపోవడంతో మోటారుపై లోడ్ పడుతూ తరచూ మొరాయిస్తోంది. నాలుగు రోజులకోసారి మోటారు కాలిపోతోందని ఇంజినీర్లు చెబుతున్నారు. ముఖ్యమైన ప్రాజెక్టుల ఆనకట్టలకు రెండేసి (స్టాండ్ బై) క్రేన్‌లు ఉండాలి. జూరాల వద్ద ఒక్కటే ఉండగా అది కూడా తరచూ మొరాయిస్తుండడంతో ఎగువ నుంచి భారీ వరద వస్తే అత్యవసరంగా గేట్లు తెరవడం ఎలా సాధ్యమనే ఆందోళన వ్యక్తమవుతోంది.

### బ్యారేజీ పై నుంచి భారీ వాహనాలు

ఈ ప్రాజెక్టు నిర్మించి 28 ఏళ్లు పూర్తవుతున్న నేపథ్యంలో... వంతెన మీదుగా భారీ వాహనాలు రాకపోకలు సాగిస్తుండటం ముప్పు కలిగించే అంశమని ఇంజినీర్లు పేర్కొంటున్నారు. వనపర్తి జిల్లా ఆత్మకూరు- గద్వాల మధ్య జూరాల ఆనకట్ట ఉంది. కృష్ణా నదిపై సమీపంలో వేరే వంతెన లేకపోవడంతో ఈ బ్యారేజీ వంతెనపై నుంచే వాహనాల రాకపోకలు సాగుతున్నాయి. ఆనకట్ట భద్రత దృష్ట్యా.. వాహనాల రాకపోకలకు మరో వంతెన నిర్మించాలని ఎన్డీఎస్ఏ నిపుణులు గతేడాది సూచించారు. ప్రాజెక్టు దిగువన రూ.100 కోట్లతో వంతెన నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేసినా.. దస్త్రాల్లోనే మగ్గుతోంది.

### పునరుద్ధరణ పనులు జరుగుతున్నాయి – ఏఎస్ఎన్ రెడ్డి, సీఈ, వనపర్తి

జూరాల ప్రాజెక్టు గేట్ల రోప్‌ల మార్పిడి, గ్యాంటీ క్రేన్ మరమ్మతు తదితర పనులు ఇప్పటికే ప్రారంభమయ్యాయి. రోప్‌లు తెగిన నాలుగు గేట్లకు సంబంధించి పనులు పూర్తయ్యాయి. మిగిలిన నాలుగు గేట్ల రోప్‌లను మార్చాల్సి ఉంది. ఈ ఏడాది ముందస్తుగా వరదలు వచ్చాయి. దీంతో పనులకు కొంతమేర ఆటంకం కలుగుతోంది. భారీ ప్రవాహం వచ్చినా మిగిలిన గేట్ల ద్వారా నీటిని దిగువకు విడుదల చేయడానికి వీలుంది. వీలైనంత త్వరగా మరమ్మతులు పూర్తిచేస్తాం.

### జూరాలపై ప్రభుత్వ నిర్లక్ష్యం: కేటీఆర్

జూరాల ప్రాజెక్టులోని గేట్ల రోప్‌లు తెగిపోవడం కాంగ్రెస్ సర్కారు నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనమని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. ఈమేరకు గురువారం ఓ ప్రకటన విడుదల చేశారు. "ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ప్రాజెక్టు నిర్వహణ రాకపోవడం వల్లే.. ఇవాళ జూరాల ప్రాజెక్టు ప్రమాదంలో పడింది. ఏటా వరద వస్తుందని తెలిసినా.. స్పిల్‌వే వద్ద మెయింటెనెన్స్ పనులు చేయించడంలో ఈ సర్కారు నిర్లిప్తత స్పష్టంగా కనిపిస్తోంది. జూరాలకు క్రమంగా వరద ఉద్ధృతి పెరుగుతున్న నేపథ్యంలో.. ఇప్పటికైనా చర్యలు చేపట్టాలి. వెంటనే దిగువ ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలి. ఎగువ నుంచి పెరుగుతున్న ఇన్‌ఫ్లోను ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ పకడ్బందీగా వ్యవహరించాలి. ప్రాజెక్టుకు ఎలాంటినష్టం వాటిల్లకుండా జాగ్రత్తచర్యలు తీసుకోవాలి" అని పేర్కొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు ఊరట

(మొదటి పేజీ తరువాయి)

ఆర్థిక ఇబ్బందులున్నా.. ఈ బిల్లులను తాజాగా క్లియర్ చేశాం. గత ప్రభుత్వ కాలం నాటి (04-03-2023) నుంచి ప్రస్తుత ప్రభుత్వ హయాం (20-06-2025) వరకు పెండింగ్‌లో ఉన్న బిల్లులను ఒకేసారి చెల్లించాం. వీటితోపాటు మహిళా శిశు సంక్షేమం, ప్రణాళికాశాఖల్లో ఉద్యోగుల సంఖ్యను పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేసింది. ఉద్యోగులు, అధికారుల సమస్యల పరిష్కారానికి జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ ఏర్పాటు ప్రక్రియ తుది దశకు చేరుకుంది. జనాభాను అనుసరించి గ్రామపంచాయతీలను 4 గ్రేడ్‌లుగా విభజిస్తున్నారు. వీటితో పాటు ఉద్యోగులు, పెన్షనర్లకు సంబంధించిన హెల్త్ ఇన్సూరెన్స్ పథకం పూర్తిస్థాయిలో సిద్ధమవుతోంది. వివిధ శాఖల్లో ప్రమోషన్లకు సంబంధించిన డీపీసీ కమిటీలు వేగం పెంచాయి. రోజుల వ్యవధిలోనే రాష్ట్రంలోని 7.50 లక్షల మంది ఉద్యోగులు, పెన్షనర్ల సమస్యలు పరిష్కారం కావడంపై ఉద్యోగ సంఘాలు ఆనందంగా ఉన్నాయి. ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజా ప్రభుత్వం.. ఇవి రెండూ ఒక ఆదర్శ కుటుంబంగా భావించి.. వారి సమస్యలను పరిష్కరిస్తున్నాం" అని భట్టి వివరించారు.

# రైతులకు బహుమతిగా పసుపు బోర్డు

(మొదటి పేజీ తరువాయి)

డిమాండ్ అని కిషన్‌రెడ్డి అన్నారు. 'ట్యాపింగ్‌కు పాల్పడినవారు పోలీస్ వ్యవస్థలో భాగమే. వారిపై మళ్లీ ఆ విభాగంతోనే దర్యాప్తు చేస్తే నిజాలేంటో తేలవు. కొందరు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మంత్రులు, పార్లమెంటు సభ్యులు సైతం ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. భారాసతో కుమ్మక్కు కాలేదని నిరూపించాలంటే, సీఎం రేవంత్‌రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే సీబీఐకే కేసు అప్పగించాలి' అని ఆయన వ్యాఖ్యానించారు. ఇదే విషయమై తాము గతేడాది హైకోర్టులో పిటిషన్ వేసినట్లు గుర్తుచేశారు. సినీనటులు, రాజకీయ నేతలు, మీడియా అధినేతల ఫోన్లు సైతం ట్యాప్ అయ్యాయని ఆయన ఆరోపించారు.



## రాష్ట్ర స్థాయి ఫుట్బాల్ పోటీలకు ఎంపికైన అల్ఫోర్స్ ఇ-టెక్నో విద్యార్థులు

**(పడకంటి శ్రీనివాస్, ప్రజాతీర్పు ప్రతినిధి, కరీంనగర్ జూన్ 26)**

ఫుట్బాల్ విశ్వ క్రీడని ప్రపంచ వ్యాప్తంగా ప్రత్యేకత కల్గిన క్రీడగా ఖ్యాతిచెందినదని ముఖ్యంగా ఈ క్రీడలో పాల్గొనడానికి యువకులు, విద్యార్థులు ఆసక్తి చూపుతారని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని ఆల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి విద్యార్థుల అభినందన సభకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఫుట్బాల్ అతి పురాతనమైన క్రీడా అని తెలుపుతూ ప్రతి ఒక్క విద్యార్థి క్రీడల పట్ల ఆసక్తి ప్రదర్శించడమే కాకుండా వాటిలో పాల్గొని పెంపొందించుకొని విజయవకాశాలను మెరుగుపరచుకోవాలని సూచించారు. విద్యార్థుల్లో విశ్వాసం నింపడానికి, క్రీడల పట్ల దృష్టి మళ్లించడానికి పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయులచే శిక్షణ ఇప్పిస్తూ వివిధ స్థాయిలో నిర్వహింపబడే పోటీలకు ఎంపిక చేస్తూ వారికి అన్ని రకాలుగా చేయూతనిస్తున్నామని చెప్పారు. ఈ క్రమంలో ఇటీవల కాలంలో పెద్దపల్లి జిల్లాలోని అంతర్గాం గ్రామంలో గల ఫుట్బాల్ మైదానంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ నిర్వహించినటువంటి అంతర్ జిల్లా బాలుర ఫుట్బాల్ చాంపియన్షిప్ పోటీలలో పాఠశాలకు చెందినటువంటి కె. రిషిరెడ్డి, 9వ తరగతి, జి. హేమంత్ జాదవ్, 10వ తరగతి, సబ్-జూనియర్ విభాగంలో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చడమే కాకుండా త్వరలో నిజామాబాద్ లో నిర్వహించబోయే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికవడం చాలా హర్షదాయకమని తెలుపుతూ విజేతలకు పుష్పగుచ్ఛాలను అందజేసి రాష్ట్ర స్థాయిలోను అఖండ విజయాలను నమోదు చేసి జాతీయ స్థాయిలోను ప్రతిభ చాటి విజయం సాధించాలని ముందస్తు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## సొంతింటి కల నేరవేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**నెక్కొండ జూన్ 26 ప్రజాతీర్పు:**

నెక్కొండ పట్టణం నందమూరి నగర్ కాలనీకి చెందిన సింగం మమత కళాకర్ ఇందిరమ్మ ఇండ్ల భూమిపూజ కార్యక్రమానికి విచ్చేసి శుభాకాంక్షలు తెలిపిన టిపిసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్,రామాలయ కమిటి ఛైర్మెన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి,జిల్లా ఓబిసి ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు రామారాపు శిరీష రాము,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సింగం ప్రశాంత్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొల్లి సుబ్బారెడ్డి,కుసుమ చెన్నకేశవులు,ఈదునూరి సాయికృష్ణ,మాజీ వార్డు సభ్యులు పోలిశెట్టి భాను ప్రకాష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి,లావుడ్య తిరుమల్ ఆవుల శ్రీను,చల్ల పాపిరెడ్డి,మెరుగు విజయ్,ఈదునూరి ప్రభాకర్,కకర్ల నాగయ్య,యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ముద్దరబోయిన శ్రీకాంత్,బూర్గు నరేష్,మోతె విక్కీ,కనకం రాజేష్,తదితరులు పాల్గొన్నారు.




## రామడుగు మోడల్ స్కూల్ కు జిల్లా స్థాయిలో ప్రతిభ

**ప్రజాతీర్పు ప్రతినిధి, రామడుగు జూన్ 26**

మాదకద్రవ్యాల నిర్మూలనకు అవగాహన కల్పించేందుకు కరీంనగర్ జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన యాంటీ డ్రగ్ అవేర్నెస్ వీక్ 2025లో భాగంగా రామడుగు మండల ఆదర్శ పాఠశాల (మోడల్ స్కూల్) విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ పోటీలలో వ్యాసరచన విభాగంలో ఆర్. స్రవంతి, చర్చా విభాగంలో (డిబేట్) సి.హెచ్. అశ్విత, శరణ్యలు జిల్లా స్థాయిలో ప్రథమ స్థానాలు సాధించినట్టు పాఠశాల ప్రిన్సిపాల్ ఆడెపు మనోజ్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపాల్ కోల రమేష్, ఉపాధ్యాయులు రత్నాకర్, సిబ్బంది విద్యార్థులను అభినందించారు.


Toll Free No. 1800-425-2023, Fax: 0878-2262192
THE KARIMNAGAR DIST. CO-OP. CENTRAL BANK LTD., KARIMNAGAR
ది కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లి., కరీంనగర్
RBI LICENCE No: RPCD. (H) COOP/8/05.08.03/2011-12, Dt. 28-11-2011
(ప్రభుత్వ భాగస్వామ్య సంస్థ)
Email: kardccb@gmail.com, Our website: www.karimnagardccb.org

**సర్వసభ్య సమావేశము నోటీసు**

ది కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లి॥., కరీంనగర్ యొక్క సర్వసభ్య సమావేశము తేది: **28-06-2025,** శనివారము రోజున ఉ॥ **11.30** గం॥లకు "కేంద్ర కార్యాలయము, కరీంనగర్" నందు శ్రీయుత గౌ॥ శ్రీ కొండూరు రవీందర్‌రావు, బ్యాంకు అధ్యక్షుల గారి అధ్యక్షతన ఏర్పాటు చేయనైనది. కావున కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు యొక్క గౌరవ సభ్యులందరు సదరు సమావేశమునకు హాజరు కావలసినదిగా కోరనైనది.

కరీంనగర్
26-06-2025

సం/-, యన్.సత్యనారాయణరావు
ముఖ్యకార్యనిర్వాహణాధికారి


# టీఎన్జీవో రాష్ట్ర కార్యవర్గ సమావేశం - ఉద్యోగుల సమస్యలపై కీలక చర్చలు

**(పడకంటి శ్రీనివాస్, ప్రజాతీర్పు ప్రతినిధి, కరీంనగర్ జూన్ 26)**




నేడు నాంపల్లి లోని టీఎన్జీవో కేంద్ర సంఘం భవనంలో టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్, కార్యదర్శి ముజీబ్ అధ్యక్షతన రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు జిల్లాల నుండి వచ్చిన టీఎన్జీవో నాయకులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో కరీంనగర్ జిల్లా టీఎన్జీవో అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంట్రిబ్యూటరీ పెన్షన్ పథకం ద్వారా ఉద్యోగుల వేతనాల్లో నుండి రికవరీ చేసిన కాంట్రిబ్యూషన్ గత 13 నెలలుగా వారి ఖాతాల్లో ప్రభుత్వం జమ చేయకపోవడం పై ఉద్యోగులు తీవ్ర ఆందోళనకు గురిచేస్తోందని తెలిపారు. అలాగే హాస్టల్ వెల్ఫేర్ శాఖ ఉద్యోగుల పదోన్నతులు తక్షణమే చేపట్టాలని, పంచాయతీ కార్యదర్శులపై ఉన్న అధిక పని ఒత్తిడిని తగ్గించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కేంద్ర సంఘాన్ని కోరారు. రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో పలు కీలక అంశాలు చర్చించబడ్డాయి. గ్రామ పరిపాలన అధికారుల పోస్టింగ్‌లకు సంబంధించి ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని, అలాగే పెండింగ్‌లో ఉన్న మెడికల్ రియంబర్స్మెంట్ బిల్లులను క్లియర్ చేయడంలో చూపిన చొరవకు రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర సంఘం తరపున, జిల్లా టీఎన్జీవోల పక్షాన హ్రదయపుర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ అనుముల రేవంత్ రెడ్డి ఆయన మంత్రివర్గ సభ్యులకు కేంద్ర సంఘం తరపున ధన్యవాదాలు తెలియజేశారు. అదే సమావేశంలో, కరీంనగర్ జిల్లా తరపున గౌరవ ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్ కు 50 వేల రూపాయలను కరీంనగర్ జిల్లా ఉద్యోగుల సభ్యత్వ రుసుముగా అందజేయడం జరిగింది. ఇది జిల్లా నుండి వచ్చిన సమిష్టి సంఘీభావానికి నిలువెత్తు నిదర్శనంగా వారు అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగుల సమస్యలపై వివిధ అంశాలు చర్చించబడ్డాయి. తగిన నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ప్రతినిధులంతా కోరారు దానికి రాష్ట్ర కార్యవర్గం సానుకూలంగా స్పందించి ప్రతి విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవోల జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కార్యదర్శి సంగెం లక్ష్మణరావు, కేంద్ర సంఘం ఉపాధ్యక్షులు నాగుల నరసింహస్వామి, కార్యదర్శి రాగి శ్రీనివాస్, నాయకులు, చంద్రశేఖర్, గూడ ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు చదవడం పై నిత్యం అభ్యాసన చేయించాలి

- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- మండెపల్లిలోని విద్యాలయాల్లో ఆకస్మిక తనిఖీ

**ప్రజా తీర్పు ప్రతినిధి సిరిసిల్ల స్టాపర్, తంగళ్ళపల్లి జూన్ 26**



విద్యార్థులతో చదవడం పై నిత్యం అభ్యాసన (ప్రాక్టీస్) చేయించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. గురువారం తంగళ్ళపల్లి మండలం మండెపల్లిలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అంగన్వాడీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.అంగన్వాడీలో చిన్నారులకు సంబంధించిన అన్ని వివరాల రిజిస్టర్ లు సక్రమంగా నిర్వహిస్తూ, పౌష్టికాహారం అందించాలని ఆదేశించారు. పాఠ్య పుస్తకాలను చదివించి, విద్యార్థుల సామర్థ్యాలను, విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వడ్డిస్తున్న తీరును , వంటకాలని పరిశీలించారు. తొమ్మిది, పదో తరగతి విద్యార్థులకు గణితం, భౌతిక శాస్త్రం బోధించి, ప్రశ్నలు సంధించి సమాధానాలు రాబట్టారు.అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. గ్యాస్ సిలిండర్ మీద వంట తయారు చేయాలని, మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం తయారు చేయాలని ఆదేశించారు. విద్యార్థులకు చదవడం బాగా ప్రాక్టీస్ చేయించాలని సూచించారు. పాఠశాలలోనే కాకుండా ఇంటి వద్ద కూడా చదవడం ప్రాక్టీస్ చేయాలని విద్యార్థులతో పేర్కొన్నారు. చదవడం, రాయడం పై ప్రత్యేకంగా దృష్టి సారించి, విద్యార్థులకు కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా మెరుగైన విద్యా బోధన అందించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. చిన్నతనంలోనే ఉన్నత లక్ష్యాన్ని ఏర్పరుచుకుని దానికి అనుగుణంగా చదువుకుని లక్ష్యాన్ని చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విద్యాలయం ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ప్లీజ్ నన్ను ఆదుకోండి

### కరెంట్ షాక్ తగిలి నిరుపేద యువకుడికి తీవ్రగాయాలు

**ప్రజాతీర్పు ప్రాంతీయ ప్రతినిధి, కోరుట్ల జూన్ 26**

కోరుట్ల పట్టణానికి చెందిన వెంకటరెడ్డి రాజేష్ అనే యువకుడు ఇటీవల వినాయకుని విగ్రహాన్ని సిద్ధం చేసే క్రమంలో కరెంట్ షాక్ తగిలి తీవ్రంగా గాయపడ్డాడు. ఈ సంఘటన గత వారం రోజుల క్రితం చోటుచేసుకోగా, రాజేష్ ప్రాణాపాయ స్థితిలో ప్రస్తుతం హైదరాబాద్ లోని ఉస్మానియా హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు. వైద్యులు తెలిపిన ప్రకారం మెరుగైన చికిత్స కోసం దాదాపు 10 లక్షల రూపాయల ఖర్చు అవసరం అవుతుందని తెలిసింది. నిరుపేద కుటుంబానికి చెందిన రాజేష్ ఆదాయమే వారి కుటుంబ జీవనాధారం. ప్రస్తుతం వాళ్లకు సొంత ఇల్లు కూడా లేదు. విగ్రహాలు తయారుచేసే పనిలోనూ, వత్తిళ్ల నడుమ జీవనం సాగిస్తున్న ఇతడు ఈ ప్రమాదంతో తీవ్రమైన దశలో చికిత్స పొందుతున్నాడు. కాగా రాజేష్ కుటుంబ సభ్యులు, సన్నిహితులు సహృదయుల సహాయం కోసం వేడుకుంటున్నారు. మీ చిన్న సహాయంతో ఒక యువకుడి ప్రాణం నిలవొచ్చు. మానవత్వంతో అందరూ తమకు తోచిన సహాయాన్ని చేయాలని వారు ప్రాధేయపడుతున్నారు. వివరాలు తెలుసుకోవాల్సిన వారు గానీ సహాయం చేయాల్సిన వారు గానీ ఫోన్ పే, గూగుల్ పే, 7702492624, 9603407300 ల ద్వారా ఆర్థిక సాయం అందించాలని కోరుతున్నారు.

## జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు

**ప్రజా తీర్పు ప్రతినిధి సిరిసిల్ల స్టాపర్,జూన్ 26**




రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన న్యాయమూర్తి కం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్ .పి.నీరజ ఆదేశాల మేరకు గురువారం రోజున ప్రపంచ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భం గా రాధిక జైస్వాల్ సీనియర్ సివిల్ జడ్జి కం సెక్రటరీ, జిల్లా న్యాయ సేవాదికర సంస్థ సిరిసిల్ల పట్టణంలోని నెహ్రునగర్ లో గల జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. మత్తు పదార్థాల వాడకం ద్వారా ఏర్పడు అనర్థాల గురించి మత్తు ద్వారా చేస్తున్న తప్పులు అటువంటి తప్పులకు పడేటటువంటి శిక్షల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల న్యాయవాద సంఘం అధ్యక్షులు జూపల్లి శ్రీనివాసరావు, లోక్ అదాలత్ సభ్యులు చింతోజు భాస్కర్, ఆడెపు వేణు, సైకియాట్రిస్ట్ డాక్టర్ ప్రవీణ్, డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ మల్లేష్ యాదవ్, రిజర్వ్ ఎస్సై సాయికిరణ్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి.నాగుల భాగ్యరేఖ, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ కు దూరంగా ఉండాలి : ఉన్నత స్థానాలకు ఎదగాలి

- భవిష్యత్తు తరాల కోసం డ్రగ్స్ రహిత సమాజం నిర్మించడమే అందరి లక్ష్యం.
- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- యాంటీ డ్రగ్ డేలో భాగంగా విద్యార్థులతో కలిసి రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో అవగాహన ర్యాలీ.
- హాజరైన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి. గితే, అధికారులు
- పోటీల్లో విజేతకు బహుమతుల పంపిణీ

**ప్రజా తీర్పు ప్రతినిధి సిరిసిల్ల స్టాపర్,జూన్ 26**




విద్యార్థులు, యువత డ్రగ్స్ కు దూరంగా ఉండాలని, ఉన్నత స్థానాలకు ఎదగాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకాంక్షించారు. యాంటీ డ్రగ్ డే సందర్భంగా మత్తుపదార్థాల నిర్మూలన వారోత్సవాలలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గితే, విద్యార్థులు, పోలీస్ అధికారులతో కలిసి గురువారం సిరిసిల్ల అంబేద్కర్ చౌక్ నుంచి పద్మనాయక ఫంక్షన్ హాల్ వరకు ర్యాలీ తీశారు. ప్రజలను ఆకట్టుకుంటూ ఆలోచింపచేసేలా ఉన్న గంజాయి రహిత సమాజం%-%మనందరిబాధ్యత - డ్రగ్స్‌కి నో చెప్పండి - ఆరోగ్యమే అసలైన సంపద వంటి ఫ్లకార్డ్స్, నినాదాలు చేశారు. డ్రగ్స్,గంజాయిని నిర్మూలించేందుకు బాధ్యత గల పౌరులుగా వ్యవహరించి డ్రగ్స్,గంజాయి నిర్మూలనలో భాగస్వామ్యం కావాలని ప్రజలు,యువతకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ.. విద్యార్థులు, యువత డ్రగ్స్ కు దూరంగా ఉండి పక్కా ప్రణాళిక ప్రకారం చదువుకొని ఉన్నత ఉద్యోగాలు సాధించాలని ఆకాంక్షించారు. డ్రగ్స్ ను వినియోగించి సమాజానికి ఇబ్బంది కలిగించే పౌరులుగా మారవద్దని పేర్కొన్నారు. డ్రగ్స్ వినియోగంతో మెదడు, కిడ్నీలు, ఊపిరితిత్తులు దెబ్బతింటాయని రాను రాను ఆరోగ్యం క్షీణిస్తుందని వివరించారు. డ్రగ్స్ వినియోగంతో శారీరకంగానే కాకుండా మానసిక ఇబ్బందులు, సామాజిక రుగ్మతలు తలెత్తుతాయని తెలిపారు. విద్యార్థి దశ నుంచే ప్రతి ఒక్కరూ డ్రగ్స్ తో కలిగే నష్టాలపై అవగాహన ఉండి వాటికి దూరంగా ఉండాలని సూచించారు. డ్రగ్స్ కు దూరంగా ఉంటూ ఉత్తమ సమాజ నిర్మాణానికి అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎస్పీ మహేష్ బి గితే మాట్లాడుతూ విద్యార్థులు, యువత తమ పరిసరాలు, విద్యాలయాలు ఇతర చోట్ల ఎక్కడైనా డ్రగ్స్ వినియోగించినా.. విక్రయించినా.. తరలించనా తమకు సమాచారం ఇవ్వాలని సూచించారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని స్పష్టం చేశారు. డ్రగ్స్ రహిత సమాజంతో మన రాష్ట్రం అలాగే దేశం ఉన్నతంగా ఉంటుందని పేర్కొన్నారు. విద్యార్థులు యువత డ్రగ్స్ కు దూరంగా ఉంటూ యాంటీ డ్రగ్ సోల్జర్ గా మారాలని ఆకాంక్షించారు.యాంటీ డ్రగ్ డే సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, చిత్రలేఖన ఇతర పోటీల్లో విజేతలకు ప్రశంసా పత్రాలు, పతకాలను కలెక్టర్, ఎస్పి తదితరులు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా అధికారులు విద్యార్థులు అంతా కలిసి ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ఫంక్షన్ హాల్ ఆవరణలో వివిధ పోలీస్ స్టేషన్ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాల్స్ ను పరిశీలించారు. విద్యార్థులు గీసిన చిత్రాలు.. తయారు చేసిన పెయింటింగ్ లను చూసి కలెక్టర్, ఎస్పీ వారిని అభినందించారు. అలాగే యాంటీ డ్రగ్ డే సందర్భంగా ఏర్పాటుచేసిన ఫ్లెక్సీ పై కలెక్టర్, ఎస్పీ, అధికారులు సంతకాలు చేశారు. వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి,అదనపు ఎస్పీ చంద్రయ్య, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, సి.ఐలు కృష్ణ, మొగిలి, శ్రీనివాస్, వీరప్రసాద్, శ్రీనివాస్, నతేష్,మధుకర్, నాగేశ్వరరావు, ఆర్.ఐ లు రమేష్, మధుకర్, యాదగిరి, ఎస్.ఐ లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులు యువత డ్రగ్స్ కు దూరంగా ఉంటూ యాంటీ డ్రగ్ సోల్జర్గా మారాలి: ఎస్పీ

- యాంటీ డ్రగ్ డేలో భాగంగా విద్యార్థులతో కలిసి రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో అవగాహన ర్యాలీ.
- హాజరైన కలెక్టర్,ఎస్పీ , అధికారులు

ప్రజా తీర్పు ప్రతినిధి
సిరిసిల్ల స్టాపర్,జూన్ 26



విద్యార్థులు,యువత డ్రగ్స్ కు దూరంగా ఉండాలని,ఉన్నత స్థానాలకు ఎదగాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకాంక్షించారు.యాంటీ డ్రగ్ డే సందర్భంగా మత్తుపదార్థాల నిర్మూలన వారోత్సవాలలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా,ఎస్పీ మహేష్ బి గితే, విద్యార్థులు,పోలీస్ అధికారులతో కలిసి గురువారం సిరిసిల్ల అంబేద్కర్ చౌక్ నుంచి పద్మనాయక ఫంక్షన్ హాల్ వరకు ర్యాలీ తీశారు. ప్రజలను ఆకట్టుకుంటూ ఆలోచింపచేసేలా ఉన్న గంజాయి రహిత సమాజం%-%మనందరిదీ బాధ్యత , డ్రగ్స్కి నో చెప్పండి. ఆరోగ్యమే అసలైన సంపద వంటి ఫ్లకార్డ్స్, నినాదాలు చేశారు. డ్రగ్స్,గంజాయిని నిర్మూలించేందుకు బాధ్యత గల పౌరులుగా వ్యవహరించి డ్రగ్స్,గంజాయి నిర్మూలనలో భాగస్వామ్యం కావాలని ప్రజలు,యువతకు పిలుపునిచ్చిన జిల్లా కలెక్టర్, ఎస్పీ.లి ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ.. విద్యార్థులు, యువత డ్రగ్స్ కు దూరంగా ఉండి పక్కా ప్రణాళిక ప్రకారం చదువుకొని ఉన్నత ఉద్యోగాలు సాధించాలని ఆకాంక్షించారు. డ్రగ్స్ ను వినియోగించి సమాజానికి ఇబ్బంది కలిగించే పౌరులుగా మారవద్దని పేర్కొన్నారు. డ్రగ్స్ వినియోగంతో మెదడు, కిడ్నీలు, ఊపిరితిత్తులు దెబ్బతింటాయని రాను రాను ఆరోగ్యం క్షీణిస్తుందని వివరించారు. డ్రగ్స్ వినియోగంతో శారీరకంగానే కాకుండా మానసిక ఇబ్బందులు, సామాజిక రుగ్మతలు తలెత్తుతాయని తెలిపారు. విద్యార్థి దశ నుంచే ప్రతి ఒక్కరూ డ్రగ్స్ తో కలిగే నష్టాలపై అవగాహన ఉండి వాటికి దూరంగా ఉండాలని సూచించారు. డ్రగ్స్ కు దూరంగా ఉంటూ ఉత్తమ సమాజ నిర్మాణానికి అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎస్పీ మహేష్ బి గితే మాట్లాడుతూ విద్యార్థులు, యువత తమ పరిసరాలు,విద్యాలయాలు ఇతర చోట్ల ఎక్కడైనా డ్రగ్స్ వినియోగించినా.. విక్రయించినా.. తరలించనా తమకు సమాచారం ఇవ్వాలని సూచించారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని స్పష్టం చేశారు. డ్రగ్స్ రహిత సమాజంతో మన రాష్ట్రం అలాగే దేశం ఉన్నతంగా ఉంటుందని పేర్కొన్నారు.విద్యార్థులు యువత డ్రగ్స్ కు దూరంగా ఉంటూ యాంటీ డ్రగ్ సోల్జర్గా మారాలని ఆకాంక్షించారు. యాంటీ డ్రగ్ డే సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, చిత్రలేఖన ఇతర పోటీల్లో విజేతలకు ప్రశంసా పత్రాలు, పత కాలను కలెక్టర్,ఎస్పి తదితరులు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా అధికారులు విద్యార్థులు అంతా కలిసి ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ఫంక్షన్ హాల్ ఆవరణలో వివిధ పోలీస్ స్టేషన్ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాల్స్ ను పరిశీలించారు. విద్యార్థులు గీసిన చిత్రాలు.. తయారు చేసిన పెయింటింగ్ లను చూసి కలెక్టర్, ఎస్పీ వారిని అభినందించారు. అనంతరం యాంటీ డ్రగ్ డే సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ పై యాంటీ డ్రగ్ సోల్జర్ గా కలెక్టర్,ఎస్పీ,అధికారులు , విద్యార్థులు సంతకాలు చేశారు. ఈకార్యక్రమంలో వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి,అదనపు ఎస్పీ చంద్రయ్య, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, సి.ఐలు కృష్ణ, మొగిలి, శ్రీనివాస్, వీరప్రసాద్, శ్రీనివాస్, నతేష్,మధుకర్, నాగేశ్వరరావు, ఆర్.ఐ లు రమేష్, మధుకర్, యాదగిరి, ఎస్.ఐ లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్ల పై తిరిగే కేజీ వీల్స్ ట్రాక్టర్ల వాడకం నిషేదం

- పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

సుల్తానాబాద్, ప్రజాతీర్పు రిపోర్టర్



రోడ్ల పై తిరిగే ట్రాక్టర్లు కేజీ వీల్స్ వాడకం నిషేదించామని, ఎవరు కూడా కేజీ వీల్స్ తో ట్రాక్టర్ల ను రోడ్లపై నడపరాదని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కేజీ వీల్స్ ట్రాక్టర్లతో రోడ్డు పై నడపడం వల్ల రోడ్లు శాశ్వతంగా పాడవుతున్నాయని, గుంతలు అధికంగా ఏర్పడటం వల్ల ప్రమాదాలు సైతం జరుగుతున్నాయని కలెక్టర్ తెలిపారు. రోడ్ల పై కేజీ వీల్స్ వాడకాన్ని పూర్తి స్థాయిలో నిషేధించామని కలెక్టర్ తెలిపారు. రోడ్ల పై కేజీ వీల్స్ ట్రాక్టర్ తో ప్రయాణిస్తూ దొరికితే మొదటిసారి రూ.5 వేలు, రెండవసారి రూ.10 వేలు జరిమానా విధించడం, మూడవసారి దొరికిన వారికి రూ.20 వేల జరిమానా విధించడంతో పాటు సంబంధిత చట్టాల ప్రకారం కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. వీనిపై సంబంధిత మండలాల తహసీల్దార్, ఎంపీడీవో, ఎంఈఓ, ఎస్.హెచ్.ఓ. అధికారులు అప్రమత్తంగా ఉంటూ రోడ్లపైకి వచ్చిన కేజీ వీల్స్ ను వెంటనే జరిమానా విధిస్తూ, సంబంధిత చట్టం కింద కేసులు నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

## ఆల్ ఇండియా సెమ్స్ ఒలంపియాడ్‌లో మానేరు విద్యార్థుల ప్రభంజనం



- ఆల్ ఇండియా ఫస్ట్ ర్యాంక్ సాధించిన రక్షిత
- విద్యార్థులను అభినందించిన మానేరు విద్యాసంస్థల అధినేత అనంతరెడ్డి

(పడకంటి శ్రీనివాస్, ప్రజాతీర్పు ప్రతినిధి, కరీంనగర్ జూన్ 26)

సెమ్స్ ఒలంపియాడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 4వ నేషనల్ సెమ్స్ మ్యాథ్స్, సైన్స్ ఒలంపియాడ్ పరీక్షల ఫలితాలు గురువారం సెమ్స్ ఫౌండేషన్ నిర్వాహకులు వెల్లడించారు. ఫలితాల్లో భాగంగా మానేరు విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు ఆల్ ఇండియా, స్టేట్ లెవల్ ర్యాంకులను కైవసం చేసుకొన్నట్లు తెలిపారు. మానేరు సీబీఎస్ఈ పాఠశాలకు చెందిన ఎన్. రక్షిత అద్వితీయ ప్రతిభ కనబరిచి ఆల్ ఇండియా స్థాయిలో ఫస్ట్ ర్యాంక్ను కైవసం చేసుకొన్నట్లు తెలిపారు. అదే విధంగా మానేరు విద్యాసంస్థలకు చెందిన కె. మహిత ఆల్ ఇండియా 3వ ర్యాంక్ను, పి. మహిధర్, ఏ ఆత్రేయలు స్టేట్ 2వ, డి. మహిత స్టేట్ 3వ, మహి చౌదరి స్టేట్ 7వ, జి. పరీక్షిత్ సారధి, సీహెచ్ అభిగ్న లు స్టేట్ 10వ ర్యాంక్లను కైవసం చేసుకున్నట్లు పేర్కొన్నారు. అదే విధంగా పలువురు విద్యార్థులు జోనల్ ర్యాంకలను సాధించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురువారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ర్యాంకులు సాధించిన విద్యార్థులను ఆయన అభినందించి మాట్లాడారు. మానేరు విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు గత కొన్ని సంవత్సరాలుగా ఆల్ ఇండియా స్థాయి, స్టేట్ లెవల్ లో ర్యాంక్లను సాధిస్తూ సత్తా చాటుతున్నారన్నారు. 2024%-%25 విద్యాసంవత్సరంలో మానేరు విద్యార్థులు సీబీఎస్ఈ, ఎస్సెస్సీ ఫలితాల్లో అద్వితీయ మార్కులను సాధించారన్నారు. మానేరు పూర్వ విద్యార్థులు ఇంటర్, ఏప్సెట్, నీట్, ఐఐటీ, జెఈఈ ఫలితాల్లో కూడా అద్భుతమైన ఫలితాలను సాధించారని గుర్తు చేశారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్కు సెమ్స్ ఒలంపియాడ్ పోటీ పరీక్షలు ఎంతగానో దోహదపడుతాయన్నారు. ఇలాంటి పోటీ పరీక్షలను నిర్వహిస్తున్న ఒలంపియాడ్ నిర్వాహకులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మానేరు విద్యాసంస్థల డైరెక్టర్ కడారి సునీతా రెడ్డి, ప్రిన్సిపల్లు, వైస్ ప్రిన్సిపల్లు, కో ఆర్డినేటర్లు, ఇంచార్జిలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తరప్రదేశ్ చెందిన ఇద్దరు సైబర్ నిందుతుల అరెస్ట్,రిమాండ్

- XTcoin.Com వెబ్ అప్లికేషన్ లింకు పంపుతూ మోసాలు.
- సుమారుగా 7,00,000/- రూపాయలు పెట్టుబడి పెట్టి మోసపోయిన బాధితుడు.
- వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే

ప్రజా తీర్పు ప్రతినిధి సిరిసిల్ల స్టాపర్, జూన్ 26



రాజన్న సిరిసిల్ల జిల్లాలోని పలు మండలంలో సైబర్ నేరాలకు పాల్పడుతూ అమాయక ప్రజల వద్ద అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్న ఉత్తరప్రదేశ్ చెందిన ఇద్దరు సైబర్ నేరగాలను గురువారం అరెస్ట్ చేసి రిమైండర్ తరలించినట్లు జిల్లా ఎస్పీ మహేష్ బి.గేతే విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.... ఉత్తరప్రదేశ్ రాష్ట్రం నికి చెందిన కపిల్ శర్మ, పంకజి కౌశిక్ అనే ఇద్దరు వ్యక్తులు %ఞఎశీఱఅ.జశీఎ% వెబ్ అప్లికేషన్ లింకు వాట్సప్ కి పంపుతూ తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు అంటూ మోసాలకు పాల్పడుతున్నరు. అందులో బాగంగా

చందుర్తి మండలం దేవుని తండా గ్రామానికి చెందిన గుగులోతు రమేష్ అనే వ్యక్తి సాఫ్ట్ వేర్ ఉద్యోగం చేస్తు ప్రస్తుతం వర్క్ ఫ్రం హోమ్ చేస్తూ ఊర్లోనే ఉంటూ తేదీ 8- 12- 2024 రోజున తన మొబైల్ కి ఆన్లైన్ ట్రేడింగ్ లో ఇన్వెస్ట్ చేస్తే ఎక్కువ డబ్బులు వస్తాయని చెప్పి %ఞఎశీఱఅ.జశీఎ% వెబ్ అప్లికేషన్ లింకు పంపగా రమేష్ మొదటగా 2500 ఇన్వెస్ట్మెంట్ చేసి మరునాడు వెబ్సైట్లో చూడగా తను ఇన్వెస్ట్ చేసిందంటే ఎక్కువ డబ్బులు కనిపించడంతో ఇది నిజమే అనుకోని విడతల వారిగా 7,32,000 రూపాయలు ఇన్వెస్ట్మెంట్ చేయగా రెండు రోజుల తర్వాత అమౌంట్ విత్ డ్రా చేయడానికి ప్రయత్నించగా విత్ డ్రా కావడం లేదని మరొక రెండు మూడు రోజుల తర్వాత సైట్ మొత్తం క్లోజ్ కాగా రమేష్ వెంటనె నేను మోసపోయిన అని గ్రహించి చందుర్తి పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయగా చందుర్తి ఎస్ఐ కేసు నమోదు చేసి విచారణలో భాగంగా చందుర్తి సి. ఐ వెంకటేశ్వర్లు కేసు దర్యాప్తు చేయగా జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఆదేశాల మేరకు చందుర్తి సి.ఐ వెంకటేశ్వర్లు,సైబర్ క్రైం ఎస్.ఐ జునైద్, గంగారం హెడ్ కానిస్టేబుల్ ,సైబర్ క్రైమ్ కానిస్టేబుల్ మహేష్ లు సాంకేతికత ఆధారంగా రాజస్థాన్ లోకి జైపూర్ నందు నింధితులను అరెస్ట్ చేసి ఈ రోజు రిమాండ్ కి తరలించడం జరిగిదని ఎస్పీ గారు తెలిపారు. పై నిందుతులను చాకచక్యంగా వ్యవహరించి సాంకేతికత ఆధారంగా రాజస్థాన్ లోని జైపూర్ లో అరెస్ట్ చేసిన స్పెషల్ టీం చందుర్తి సి.ఐ వెంకటేశ్వర్లు, సైబర్ క్రైమ్ ఎస్.ఐ జునైద్, సిబ్బంది గంగారాం,మహేష్ లను ప్రత్యేకంగా అభినందించారు.



## గోశాల నూతన సిబ్బందికి నియామక పత్రాల అందజేత

- నేటి నుంచి విధుల్లోకి రావాలని ఆదేశం
- కోడెల కోసం పచ్చిగడ్డి పెంపకం స్థలాలు పరిశీలిన
- జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి

ప్రజా తీర్పు ప్రతినిధి సిరిసిల్ల స్టాపర్,వేములవాడ, జూన్ - 26

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయానికి సంబంధించిన గోశాలలో పనిచేయుట కోసం నియమించిన సిబ్బందికి నియామక పత్రాలను పంపిణీ చేశారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో 40 మందికి గాను ఈ రోజు 38 మంది సిబ్బందికి గురువారం జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి నియామక పత్రాలు అందజేశారు. వారిని శుక్రవారం (నేటి) నుంచి విధులకు హాజరు కావాలని సూచించారు.వేములవాడ పరిధిలోని హన్మక్కపల్లిలో 25 ఎకరాలు, మర్రిపల్లిలో 40 ఎకరాలు ప్రభుత్వ భూమి కేటాయించారు. దానిలో కోడెల కోసం పచ్చిగడ్డి పెంచాలని జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డికి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సూచించగా.జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, తహసీల్దార్లతో జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి గురువారం హన్మక్కపల్లి, మర్రిపల్లిలో కేటాయించిన స్థలాలను పరిశీలించారు.



## ఉజ్వల భవిష్యత్తును పాడు చేసుకోవద్దు: ఇంచార్జి ప్రిన్సిపల్

ప్రజా తీర్పు ప్రతినిధి సిరిసిల్ల స్టాపర్,ఎల్లారెడ్డిపేట జూన్ 26

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం అంతర్జాతీయ మాదకద్రవ్యాల నిరోధక దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు అధ్యాపకులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ఇంచార్జ్ క్యాతం సత్యనారాయణ మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు బానిస కావద్దని, ఉజ్వల భవిష్యత్తును పాడు చేసుకోవద్దని పిలుపునిచ్చారు. డ్రగ్స్ మహమ్మారిని నిర్మూలించి భావితరాలకు మంచి భవిష్యత్తును అందించాలంటూ విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. డ్రగ్స్ ను తరిమేద్దాం ఆరోగ్యకర సమాజాన్ని నిర్మిద్దాం అంటూ విద్యార్థులు నినాదాలు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో కళాశాల ఇంచార్జ్ క్యాతం సత్యనారాయణ, మాదాసు చంద్రమౌళి, చెరుకు భూమక్క, బుట్ట కవిత, నీరటి విష్ణు ప్రసాద్, జాటోతు శ్రీను, అనుముల రవిచంద్ర, అగోలం గౌతమి. తదితరులు పాల్గొన్నారు.



## వర్షాకాలంలో వ్యాపించే వ్యాధుల వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి : జిల్లా వైద్యాధికారి

ప్రజా తీర్పు ప్రతినిధి సిరిసిల్ల స్టాపర్,జూన్ 26

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారు డాక్టర్ రజిత గురువారం జిల్లా వైద్య ఆరోగ్య కేంద్రంలో మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్(%మీనూ%) సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమీక్ష సమావేశంలో వర్షాకాలంలో వ్యాపించే వ్యాధుల నివారణ కార్యక్రమాన్ని సమీక్షించారు.డెంగ్యూ, మలేరియా, చికెన్ గునియా జ్వరాల పై దోమలు పుట్టకుండా, కుట్ట కుండ పరిసరాల పరిశుభ్రత పాటించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కేంద్ర ఆరోగ్య పథకాల లో ఉచిత సమగ్ర వ్యాధి నిర్ధారణ పరీక్షల ఆరోగ్య శిబిరం ప్రగతి నివేదిక,డయేరియా నివారణ కార్యక్రమం రోజువారి నివేదిక అందించాలన్నారు.మాతా శిశు సంరక్షణ కార్యక్రమం సాధారణ ప్రసవాలు, వ్యాధి నిరోధక టీకాలపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సమీక్షించినారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సంపత్ కుమార్,డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ అనిత, డాక్టర్ నహీం, ప్రాథమిక కేంద్ర వైద్యాధికారులు, ఎం ఎల్ హెచ్ పి లు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై గురుకుల విద్యార్థులకు అవగాహన

సైబర్ నేరానికి గురైతే 1930 కాల్ మీ:అబ్దుల్ రెహమన్



ప్రజా తీర్పు ప్రతినిధి సిరిసిల్ల స్టాపర్,తంగళ్ళపల్లి జూన్ 26

రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం చిన్న బోనాల గ్రామంలోని టీజీఎస్ డబ్ల్యు ఆర్ గురుకుల కళాశాల డిజిటల్ పేమెంట్స్,సైబర్ నేరాల పైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా అధికారి జయరాజ్ మాట్లాడుతూ బ్యాంకింగ్ సేవలను సులభంగా డిజిటల్ బ్యాంకింగ్ ద్వారా చేసుకోవచ్చు అని,యూపీఐ పేమెంట్,ఇంటర్నెట్ బ్యాంకింగ్, ఎటిఎం లావాదేవీలను వినియోగించుకోవాలని అన్నారు. అలాగే వెంకటరమణ మాట్లాడుతూ సైబర్ క్రైమ్ బెట్టింగ్ అప్స్,లెండింగ్ అప్స్,ఫేక్ వెబ్సైట్లు ,డిజిటల్ అరెస్టు వంటి సైబర్ నేరాల బారిన పడకుండా అన్ని రకాల లావాదేవీల్లో అప్రమత్తంగా ఉండాలి అన్నారు.సైబర్ నేరానికి గురైతే 1930 కాల్ చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రిజర్వ్ బ్యాంకు అధికారులు అబ్దుల్ రెహమన్,జిల్లా లీడ్ బ్యాంకు అధికారి మల్లికార్జున్,కళాశాల ప్రిన్సిపాల్ జసిమిన్ థెరిస్సా,ఆర్థిక అక్షరాస్యత కౌన్సిలర్స్ పాల్గొన్నారు.

# నాటి ఎమర్జెన్సీని తలపిస్తున్న మోడీ పరిపాలన

- నాడు, నేడు పాలకులకు కమ్యూనిస్టులే లక్ష్యం
- మతతత్వ నయా ఫ్యాసిస్ట్ శక్తుల నుండి ఈ దేశాన్ని కాపాడుకోవాలి.. సిపిఎం



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ప్రజా తీర్పు ప్రతినిధి, సందీప్ జూన్ 26,**

1975 సంవత్సరంలో దేశాన్ని పరిపాలిస్తున్న ఇందిరా గాంధీ నిరంకుషత్వంగా ఎమర్జెన్సీ రూపంలో ప్రజాస్వామ్యాన్ని హరించి 50 ఏళ్లు అవుతోందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి లు అన్నారు. సిపిఎం 20వ వార్డు కమిటీ ఆధ్వర్యంలో డి సీతాలక్ష్మి అధ్యక్షతన జరిగిన జనరల్ బాడీ సమావేశంలో వారు ప్రసంగించారు. నాడు నిర్బంధాలతో, నిరంకుశత్వంతో అధికారాన్ని కాపాడుకో గలమని ఇందిరా గాంధీ భావించిందని, కమ్యూనిస్టు నాయకులను ప్రధానంగా సిపిఎం నేతలపై నిర్బంధాన్ని ప్రయోగించి జైల్లో పెట్టి చిత్రహింసలకు గురిచేసిందని అన్నారు. నాడు ప్రజలు ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడానికి పెద్ద ఎత్తున ఉద్యమించిన ఫలితంగా 77 లో జరిగిన సాధారణ ఎన్నికల్లో ఇందిరా గాంధీ ఘోరమైన ఓటమి చవిచూడాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ఆనాడు ఎమర్జెన్సీకి మద్దతు పలికిన ఆర్ఎస్ఎస్, బిజెపి నాయకులు నేడు సంవిధాన్ హత్య దివస్ (రాజ్యాంగ హత్యా దినం) గా జూన్ 25న కార్యక్రమాలు చేపట్టడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. వాస్తవానికి మోడి పాలనలో నేడు మనం చూస్తున్నది ఎమర్జెన్సీ నాటి నిరంకుశత్వపు పోకడలే అని అన్నారు. మోడీ ప్రభుత్వాన్ని ప్రశ్నించిన రచయితలు, జర్నలిస్టులు,విద్యార్థులు, రాజకీయ ప్రత్యర్థులపై 'ఉపా చట్టం- పేరుతో గొంతు నొక్కుతున్నారని విమర్శించారు. ప్రతిపక్ష నాయకులను భయపెట్టడానికి,ఒత్తిడికి గురి చేయడానికి రాజ్యం చేతిలో ఉన్న సిబిఐ,ఈడి తదితర ప్రభుత్వ సంస్థలను ఉపయోగిస్తుందని అన్నారు. ఫెడరలిజాన్ని దెబ్బతీస్తూ రాష్ట్రాల హక్కులను కాల రాస్తుందని, దేశంలో మత ఘర్షణలు సృష్టించి లౌకిక విలువలను దెబ్బతీస్తోందని అన్నారు. నాడు ఇందిరాగాంధీ ఎమర్జెన్సీ ప్రకటించి నిరంకుశంగా పాలిస్తే నేడు నరేంద్ర మోడీ నాయకత్వంలో బిజెపి ప్రభుత్వం ఎమర్జెన్సీని తలపించేలా రాజ్యాంగాన్ని దెబ్బతీస్తూ నిరంకుశంగా పరిపాలన చేస్తుందని ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కి మతతత్వ నయా ఫాసిస్టు విధానాలను అమలు చేస్తోందని అన్నారు. నేడు బిజెపి అమలు చేస్తున్న నయా ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా ప్రజాస్వామ్యవాదులు, అభ్యుదయవాదులు ఐక్యంగా కదలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ శాఖ కార్యదర్శి డి రామకృష్ణ సభ్యు రాంబాబు, లక్ష్మీకాంత, రాధా చిట్టెమ్మ,తదితరులు పాల్గొన్నారు..



## భీమదేవరపల్లి సబ్ రిజిస్టర్ కార్యాలయం పై ఏసీబీ దాడులు

**భీమదేవరపల్లి జూన్ 26 (ప్రజా తీర్పు విలేఖరి)**

అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న భీమదేవరపల్లి సబ్ రిజిస్టర్ కార్యాలయం పై గురువారం ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీబీ డి.ఎస్.పి సాంబయ్య విలేకరులతో మాట్లాడుతూ గత కొంతకాలంగా సబ్ రిజిస్టర్ కార్యాలయానికి వచ్చేవారి నుండి డాక్యుమెంట్ రైటర్ల ద్వారా రిజిస్ట్రేషన్ కార్యాలయ సిబ్బంది అధిక మొత్తంలో వసూళ్లకు పాల్పడుతున్నారని ఫిర్యాదు రాగా తనిఖీలు చేపట్టినట్లు ఆయన వివరించారు. ఈ సందర్భంగా డాక్యుమెంట్ రైటర్ల నుండి 96,870 రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నాడు ఆయన తెలిపారు. రిజిస్ట్రేషన్ కార్యాలయంలో 2023-2024 సంబంధించిన డాక్యుమెంట్ పత్రాలు ఇప్పటివరకు ప్రభుత్వానికి సమర్పించలేదనే విషయం ఈరోజు జరిగిన తనిఖీల్లో వెల్లడైందని ఆయన తెలిపారు. అనుమతి లేకుండా డాక్యుమెంట్ రైటర్ లకు కార్యాలయంలో కి రావడం చట్ట విరుద్ధమని కానీ అందుకు విరుద్ధంగా డాక్యుమెంట్ రైటర్లు ఏదేచగా అధికారులతో కుమ్మక్కై సాఫీగా వారి వారి పనులను చేసుకుంటున్నట్లు తమ దృష్టికి వచ్చిందని ఆయన తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా కార్యాలయంలో జరుగుతున్న పనులపై ప్రభుత్వానికి నివేదికను సమర్పించడం జరుగుతుందని డిఎస్పి తెలిపారు. ప్రభుత్వ కార్యాలయానికి వచ్చే ప్రజలను ప్రభుత్వ అధికారులు డబ్బుల కోసం ఇబ్బందులు గురి చేస్తే తమ టోల్ ఫ్రీ నెంబర్ 1064 కి డయల్ చేసి ఫిర్యాదు చేయవచ్చని ఆయన తెలిపారు. ఇంకా పూర్తి తనిఖీలు జరుగుతున్నాయని అనంతరం పూర్తి వివరాలు తెలియజేస్తామని ఆయన తెలిపారు. ఈ తనిఖీల్లో ఏసీబీ ఎస్ఐలు ఎస్ రాజు, ఎల్ రాజు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## కాలనీ సమస్యలను నర్సంపేట మున్సిపాలిటీ కమిషనర్ కు వివరిస్తున్న కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ లక్కార్స్ రమేష్

**నర్సంపేట జూన్ 26 (ప్రజా తీర్పు)**

నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి ఆదేశానుసారం నర్సంపేట పట్టణంలోని ఒకటో వార్డులో ప్రజలు వర్షాకాలంలో సైడ్ కాలువలు రోడ్ల సమస్యలను మున్సిపాలిటీ నిధుల నుంచి విడుదల చేసి కాలనీలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని నర్సంపేట మున్సిపాలిటీ కమిషనర్ భాస్కర్ కి ఒకటో వార్డ్ ఇంచార్జ్ లక్కర్సు రమేష్ మాజీ కౌన్సిలర్ ఎలకంటి విజయ్ న్యాయవాది కందికట్ల వీరేష్ గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలు గత బిఆర్ఎస్ ప్రభుత్వం కాలనీలో రోడ్లు సైడ్ కాలువలు నిర్మాణం చేయడంలో విఫలం కావడం మూలంగా కాలనీలో మురుగునీరు రోడ్లమీద ప్రవహిస్తుంది. ఈ సమస్యలను తక్షణమే పరిష్కారం చేయాలని దొంతి మాధవ రెడ్డి నర్సంపేట శాసనసభ్యులు వారి ఆదేశానుసారం ఒకటో వార్డులో సమస్యలను మున్సిపాలిటీ కమిషనర్ ఏఈ తో పరిశీలించి పరిష్కరించాలని చెప్పారు ఒకటో వార్డులో ప్రభుత్వ బిల్డింగ్లలో బస్తీ దావకాన ఏర్పాటును పరిశీలన చేయడం జరిగింది. దీంతో పాటుగా డ్రైనేజీల్లో ఉన్న చెత్తాచెదారాన్ని లకార్స్ రమేష్ తీసివేసి శ్రమదానం చేయడం జరిగింది వర్షాల వల్ల అంటువ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున మున్సిపాలిటీ నిధుల ద్వారా ఫాగింగ్ బ్లీచింగ్ చేయాలని చెప్పారు. దీనిపై స్పందించిన కమిషనర్ మున్సిపాలిటీ నిధులను కేటాయించి వార్డుల అభివృద్ధికి కృషి చేస్తామని చెప్పారు

## 212, 217 బెటాలియన్ల కంపెనీ ఫీల్డ్ హాస్పిటల్‌ను సందర్శించిన డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ రాజేష్ కుమార్ పాండే



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ప్రజా తీర్పు ప్రతినిధి, సందీప్ జూన్ 26,**

26 జూన్ 2025న, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (ఆప్స్ రేంజ్ కొంటా) సూరజ్ పాల్ వర్మ మరియు డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ రాజేష్ కుమార్ పాండే, కిష్టారామ్ యాక్సిస్‌లోని 212 మరియు 217 బెటాలియన్ల కంపెనీలు మరియు ఫీల్డ్ హాస్పిటల్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (ఆప్స్ రేంజ్ కొంటా) సూరజ్ పాల్ వర్మ కంపెనీ సిబ్బందికి మాట్లాడుతూ, కర్రెగుట్ట మరియు ఛత్తీస్‌గఢ్‌లో జరుగుతున్న వివిధ నక్సల్ వ్యతిరేక కార్యకలాపాలలో నక్సలైట్లకు వ్యతిరేకంగా దళం యొక్క ఇంటెన్సివ్ ఆపరేషన్ నక్సలైట్లలో భయానక పరిస్థితిని సృష్టించిందని మరియు ఇప్పుడు వారు దళంలోని చిన్న బృందాలపై దాడి చేయడానికి మరియు . ఎల్ ఇ డి లను అమర్చడం ద్వారా దళానికి హాని కలిగించడానికి ప్రయత్నిస్తున్నారని చెప్పారు. దీనితో పాటు, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ కూడా కంపెనీ కమాండర్‌ను తన కంపెనీ ఆపరేషన్ ప్రాంతంలో ఇంటెన్సివ్ ఆపరేషన్లు నిర్వహించాలని మరియు గ్రామస్తుల మధ్య పరస్పర సమన్వయాన్ని సృష్టించాలని ఆదేశించారు. ఈ రోజుల్లో నక్సల్స్ అమాయక గ్రామస్తులను మరియు లొంగిపోయిన నక్సల్స్‌ను చంపడానికి సంబంధించిన అంశాలను కూడా ఆయన చర్చించారు. వర్షాకాలంలో ఈ ప్రాంతంలో విషపూరిత పాములు మరియు కీటకాలు రాకుండా అదనపు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన వారికి తెలియజేశారు. ఈ సందర్భంగా, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ సూరజ్ పాల్ వర్మ, అధికారులు మరియు అన్ని కంపెనీ కమాండర్లకు వర్షాకాలంలో ఈ ప్రాంతంలో మరిన్ని ఆపరేషన్లు ఉండాలని వివరించారు, ఎందుకంటే వర్షాకాలంలో నక్సలైట్లు తమ శిక్షణను రిఫ్రెష్ చేస్తారని మరియు వారికి వారి శిక్షణను రిఫ్రెష్ చేసుకునే అవకాశం ఇవ్వకూడదని డైరెక్టరేట్ జనరల్ తెలియజేశారు మరియు మరిన్ని ఆపరేషన్లు నిర్వహించడం ద్వారా నక్సలైట్లను మన ప్రాంతం నుండి దూరంగా ఉంచాలని సూచించారు. దీనితో పాటు, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (కొనసాగింపు శ్రేణి) సూరజ్ పాల్ వర్మ మరియు డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ రాజేష్ శర్మ పాండే కూడా . ఫ్ ఓ బి దుబ్బమార్కాలో మినీ స్విచ్‌ల హ్యాంగర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా, 217 బిఎన్ కమాండెంట్ విజయ్ శంకర్, 212 బిఎన్ సెకండ్ కమాండింగ్ ఆఫీసర్ గజేంద్ర బహదూర్ సింగ్, 212 బిఎన్ సెకండ్ కమాండింగ్ ఆఫీసర్ శ్రీ దినేష్ కుమార్, 217 బిఎన్ సెకండ్ కమాండింగ్ ఆఫీసర్ వీరేంద్ర కుమార్ మరియు 212 బిఎన్ డిప్యూటీ కమాండెంట్ గౌరవ్ కుమార్ శర్మ, సబార్డినేట్ అధికారులు మరియు జవాన్లు కూడా పాల్గొన్నారు.

## ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా జిల్లా స్థాయి సమీక్ష సమావేశం

**మంచిర్యాల జిల్లా ప్రజా తీర్పు ప్రతినిధి వి వెంకటేష్ జూన్ 26**



ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా స్థాయి సమీక్ష సమావేశం ఆదిలాబాద్ పట్టణంలో ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర కార్మిక మరియు గనుల శాఖ మంత్రి డా. వివేక్ వెంకటస్వామి గారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సమీక్షలో జిల్లా అభివృద్ధి, ప్రభుత్వ పథకాల అమలు, వనరుల వినియోగం, ప్రజా సంక్షేమంపై విస్తృతంగా చర్చ జరిగింది. మంత్రి గారు అధికారులకు ప్రజల అవసరాలకు అనుగుణంగా, సమర్థవంతమైన పాలనను అందించాలన్న సూచనలు చేశారు. ఈ సమావేశంలో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు గారు జిల్లా కలెక్టర్‌లు, జిల్లా స్థాయి అధికారులు, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## మాదకద్రవ్యాల బారిన పడి ఎవరు కూడా వారి జీవితాలను ఇబ్బందుల పాలు చేసుకోకూడాదు

**జిల్లా కలెక్టర్ కె. హైమావతి**

**సిద్దిపేట జిల్లా, ప్రజా తీర్పు ప్రతినిధి(, జూన్ 27,)**

అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక నిరోధక దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం నాడు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని సిద్దిపేట ఓల్డ్ బస్ స్టాండ్ వద్ద గల అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ, మాదకద్రవ్యాలకు బానిసలుగా మారిన వారికి కౌన్సిలింగ్ ఇవ్వడంతో పాటు కౌన్సిలింగ్ ఇచ్చి బాదితులకు అవగాహన కల్పించే దిశగా 1987 లో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించుకోని, ప్రతి సంవత్సరం జూన్ 26న అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక నిరోధక దినోత్సవాన్ని జరుపుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. యువత మాదక ద్రవ్యాలకు బానిసలవకుండా వారి జీవితాన్ని ఉన్నత మార్గంలో పయనించేలా చేసుకోవడంతో పాటు వారి స్నేహితులు, శ్రేయోభిలాషులు కూడా సన్మార్గంలో పయనించేలా చేయాలని పిలుపునిచ్చారు. జిల్లాలో మాదకద్రవ్యాలకు లోనై ఇబ్బందులు పడకుండా జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో డ్రగ్ అడిక్షన్ సెంటర్ ద్వారా కౌన్సిలింగ్, వైద్య సేవలు అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. సిపి అనురాధ మాట్లాడుతూ, జిల్లాలో మాదకద్రవ్యాల బారిన పడి జీవితాలను ఇబ్బందుల పాలు చేసుకోకుండదని, అందులో భాగంగా నేడు వివిధ పాఠశాలల విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల ద్వారా ర్యాలీని నిర్వహించుకోవడం జరిగిందని తెలిపారు. ఎవరు డ్రగ్ ను వాడకూడదని, డ్రగ్ ఫ్రీ దేశంగా మారాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, పోలీసు శాఖ సిబ్బంది, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, విద్యార్థులు, యువత పాల్గోన్నారు.

## పాటల పల్లకిని విజయవంతం చేద్దాం

- ఉద్యోగాలను సాధించుకుందాం
- తెలంగాణ ఉద్యమ కవి గాయకులు
- నేర్నాల కిషోర్



**సిద్దిపేట జిల్లా, ప్రజా తీర్పు ప్రతినిధి (జూన్ 27)**

ఉమ్మడి మెదక్ జిల్లా పాటల పల్లకిలో 12 గంటల కార్యక్రమానికి సన్నాహక సమావేశాన్ని సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో తెలంగాణ ఉద్యమ కవి గాయకులు మద్దెల నర్సింలు అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో పాల్గొన్న తెలంగాణ ఉద్యమ కవి గాయకులు నేర్నాల కిషోర్ మాట్లాడుతూ. తెలంగాణ ఉద్యమంలో గోసి గొంగడేసి పల్లె పల్లెల ప్రజలను చైతన్యం చేసి రాష్ట్ర సాధనలో కీలకంగా పనిచేసిన అర్హులైన ఉద్యమ కళాకారులకు సాంస్కృతిక సారథిలో ఉద్యోగాలు రాకపోవడం చాలా బాధాకరమని ఇప్పుడైనా ఈ ప్రభుత్వం ఉద్యమ కళాకారులకు సారథిలో ఉద్యోగాలు కల్పించాలన్నారు. అందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో సభను నిర్వహిస్తున్న తరుణంలో ఉమ్మడి మెదక్ జిల్లాలో ఏర్పాటు చేయడానికి సన్నాహక సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. ఎలాంటి తారతమ్యాలు లేకుండా ఉద్యమ కళాకారులందరూ ఏకతాటిపై కదిలి పాటల పల్లకిలో 12 గంటలు కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా పిలుపునిచ్చారు ఉమ్మడి మెదక్ జిల్లాలో జరగబోయే పాటల పల్లకి కార్యక్రమాన్ని త్వరలో ప్రకటిస్తామన్నారు కార్యక్రమంలో టి పి సి సి సాంస్కృతి సేన రాష్ట్ర అధ్యక్షులు చక్రాల రఘు, తెలంగాణ జానపద కళాకారుల సంఘం సిద్దిపేట అధ్యక్షుడు కళా ప్రసాద్ , ఉద్యమ కళాకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి బండ కాడి గణేష్,ఉద్యమ కళాకారుల సంఘం మెదక్ జిల్లా ఉపాధ్యక్షుడు అల్లిపూర్ రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి కల్వకుంట్ల స్వామి, సంగారెడ్డి జిల్లా ఉద్యమ కళాకారుడు ఆరెళ్ళ రాము,కళ్ళెం లక్ష్మణ్,సిరియాల్, ప్రశాంత్, రమేష్, రాకేష్, దప్పు సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణ మరియు డ్రగ్స్ ను నివారించడంలో జిల్లా పోలీసుల కృషి అభినందనీయం : జిల్లా కలెక్టర్ జితేష్.వి.పాటిల్

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ప్రజా తీర్పు ప్రతినిధి, సందీప్ జూన్ 26**



అంతర్జాతీయ మాదకద్రవ్యాల వినియోగం,అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసులు కొత్తగూడెం రైల్వే స్టేషన్ నుండి కొత్తగూడెం క్లబ్ వరకు భారీ ర్యాలీని కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు జెండా ఊపి ప్రారంభించారు.అనంతరం కొత్తగూడెం క్లబ్ లో భారీ సంఖ్యలో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులు మరియు స్థానికులను ఉద్దేశించి సమావేశాన్ని ఏర్పాటుచేసి మాదకద్రవ్యాల వలన కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్,జిల్లా అటవీ శాఖ అధికారి కృష్ణ గౌడ్,ఎక్సైజ్ సూపరింటెండెంట్ జానయ్య ఇతర అధికారులు పాల్గొన్నారు.అదేవిధంగా కొత్తగూడెం పట్టణ,పరిసర ప్రాంతాల్లోని వివిధ విద్యాసంస్థలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ముందుగా జిల్లా ఎస్పీ మాదకద్రవ్యాల వినియోగం వలన కలిగే చెడు పరిణామాలను గుర్తించాలని,గంజాయి,డ్రగ్స్ బారినపడి యువత తమ అమూల్యమైన జీవితాలను కోల్పోతున్నారని అన్నారు.యువత మంచి లక్ష్యాలను పెట్టుకొని వాటిని సాకారం చేసుకునే దిశగా అడుగులు వేయలే కానీ డ్రగ్స్ కు బానిసలుగా మారకూడదని అన్నారు.ఈ అవగాహన కార్యక్రమాలను కేవలం యాంటీ డ్రగ్ డే వారోత్సవాలలో భాగంగా కాకుండా నిత్యం అవగాహన కల్పించేందుకు జిల్లా పోలీస్ శాఖ కృషి చేస్తుందని తెలిపారు.మన జిల్లాను మాదకద్రవి రహిత జిల్లాగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, భావితరాలకు డ్రగ్ ఫ్రీ సమాజాన్ని అందించాలని అన్నారు. జిల్లాలో ఎక్కడైనా గంజాయి వంటి ఇతర మాడా ద్రవ్యాలను విక్రయించినా, అక్రమ రవాణా చేసినా, వినియోగించినట్లు గుర్తించినట్లైతే వెంటనే పోలీస్ వారికి సమాచారం అందించవలసిందిగా సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాను డ్రగ్ ఫ్రీ జిల్లా గా మార్చడంలో కృషి చేస్తున్న మన జిల్లా పోలీసు శాఖ కృషి అభినందనీయం అని తెలిపారు.ఈ రోజు యాంటీ డ్రగ్ డే సందర్భంగా ర్యాలీకి హాజరైయన వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు .

### సే నో టు డ్రగ్స్.ఎస్ టు లైఫ్

నినాధంతో ప్రతిజ్ఞ చేస్తూ.. మీ చుట్టూ ప్రక్కల ఉన్న వారికి అవగాహన కల్పించాలని అన్నారు.జిల్లా అధికారులుగా పనిచేస్తున్న మేము డ్రగ్స్ నకు సంబంధించి ఎలాంటి పరీక్షకైనా సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ప్రతి ఒక్కరూ విద్యార్థి దశ నుండి ఒక సరైన లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని దాన్ని సాధించే దిశగా అడుగులు వేయాలని సూచించారు.ఈ కార్యక్రమాన్ని ఇంత ఘనంగా ఏర్పాటు చేసిన కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసులకు ధన్యవాదాలు తెలిపారు.గంజాయి లాంటి మహమ్మారిని నిర్మూలించడంలో దేశంలోనే నెంబర్ వన్ గా మన జిల్లా నిలుస్తుందని ఈ సందర్భంగా గుర్తుచేశారు.ఎంతోమంది గంజాయి లాంటి డ్రగ్స్ మూలంగా తమ జీవితాలను కోల్పోకుండా జిల్లా ఎస్పీ సారథ్యంలో పోలీస్ శాఖ చేస్తున్న కృషి అనిర్వచనీయం అని ప్రశంసించారు. అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ యాంటీ డ్రగ్ సోల్జర్ గా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పి రెహమాన్,ఎక్సైజ్ డిఎస్పీ కరంచంద్,బిల్లా సంక్షేమ అధికారిని లెనినా కుమారి, కొత్తగూడెం ఎఫ్ డి ఓ కోటేశ్వరరావు,కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీస్ అధికారులు,ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.



## ఎరువుల షాపు పై టాస్క్ ఫోర్స్ దాడులు

**నల్లబెల్లి జూన్ 26 ప్రజా తీర్పు:**

నల్లబెల్లి మండల కేంద్రంలోని శ్రీ సుధీర్ ఎరువుల షాపు పై గురువారం టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించారు.అక్రమంగా కలిగి ఉన్న రూ.14,95,993 విలువ చేసే,గడువు ముగిసిన ఎరువులు,పురుగు మందులు స్వాధీనం చేసుకుని..షాపు యజమాని దేవా సుధీర్ బాబు పై కేసు నమోదు చేశారు. స్వాధీనం చేసుకున్న సొత్తును, నిందితులను తదుపరి చర్యల కోసం నల్లబెల్లి పోలీసులకు అప్పగించారు.

## రాష్ట్రం లో సంక్షేమ పథకాల జాతర

**నర్సంపేట పట్టణ యూత్ కాంగ్రెస్ కార్యదర్శి దేశి సాయి పటేల్**

**నర్సంపేట జూన్ 26 ప్రజా తీర్పు:**



తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయాన్ని పండుగ గా మార్చిన ఘనత రేవంత్ రెడ్డి సారద్యం లో కాంగ్రెస్ ప్రభుత్వానిదని నర్సంపేట పట్టణ యూత్ కాంగ్రెస్ కార్యదర్శి దేశి సాయి పటేల్ పేర్కొన్నారు. దేశం లో ఎక్కడ లేని విధంగా, తెలంగాణ లో 9 రోజుల్లో రూ 9000 వేల కోట్లు భరోసా నిధులుగా రైతుల ఖాతాల్లో జమ కావడంతో రైతుల ముఖాలలో ఆనందం పరవాలెత్తుతొందని ఆయన చెప్పారు.మరోవైపు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు లభించిన పేదలు తమ సొంత గృహాల కలను సాకారం చేసుకుంటున్నారని వెల్లడించారు. అన్నదాతల భద్రత కోసం ఇక కాలంలో రూ 2 లక్షల రుణమాఫీని ప్రకటించిన ప్రజా పాలన దేశ చరిత్రలో అపూర్వమని అభిప్రాయపడ్డారు.అలాగే ఒక క్వింటా ధాన్యాన్ని రూ 500 బోనస్ అందించడం ద్వారా రైతుకు ఒక ఎకరానికి సగటున 1500 లాభం చేకూరుతుందని ప్రజలందరూ ఒకేలా సన్న బియ్యం పంపిణీ చేయడం పలు సంక్షేమ పథకాల అమలుతో ఇది నిజమైన రైతు, ప్రజా ప్రభుత్వం అని ప్రజలే చెబుతున్నారని పేర్కొన్నారు.త్వరలో అమలులో రానున్న రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా యువత ఉపాధి,ఆర్థిక సామాజిక భద్రత కల్పించానున్నట్లు తెలిపారు.

## నేతన్నకు భరోసా పథకంతో నేత కార్మికులకు లబ్ధి..

**మంచిర్యాల జిల్లా ప్రజా తీర్పు ప్రతినిధి మీ వెంకటేష్ జూన్ 25**



మంచిర్యాల జిల్లా నేతన్నకు భరోసాతో పథకం ద్వారా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికులకు లబ్ధి చేకూర్చిందని చేనేత ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొండబత్తిని రామ్మోహన్ పేర్కొన్నారు, నేతన్నకు భరోసా పథకం ద్వారా జియో ట్యాగింగ్ మగ్గం కలిగిన ప్రతి చేనేత కార్మికునికి ఏడాదికి 24 వేల రూపాయలు చేనేత కార్మికుల ఖాతాల్లో జమ చేయడం హర్షించ దగ్గ విషయం, చేనేత కార్మికుల బాధలు అర్థం చేసుకొని వారి ఖాతాల్లో 24 వేల రూపాయలు జమ చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి గారికి చేనేత కార్మికులు ఎప్పుడూ రుణపడి ఉంటారని తెలియచేస్తూ, తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర కమిటీ తరపున ధన్యవాదాలు తెలియ చేస్తున్నాము. రామ్మోహన్ కొండబత్తిని.రాష్ట్ర ఉపాధ్యక్షుడు. తెలంగాణ చేనేత ఐక్యవేదిక. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు.

## ఒడిస్సాలో దళితులపై దాడి ఘటనను తీవ్రంగా ఖండించిన ఎంపీ గడ్డం వంశీకృష్ణ

**మంచిర్యాల జిల్లా ప్రజాతీర్పు ప్రతినిధి వి వెంకటేష్ జూన్ 26**



పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ఈరోజు ఒడిస్సా రాష్ట్ర గంజాం జిల్లాలోని గంగాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సింగపూర్ గ్రామంలో ఇటీవల ఇద్దరు దళితులపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు. ఈ దాడిలో తీవ్రంగా గాయ పడిన బాధితులను ఆయన వ్యక్తిగతంగా పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. బాధిత కుటుంబాలకు న్యాయం జరగాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఒడిస్సా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇలాంటి అఘాయిత్యాలు 21వ శతాబ్దంలో దళితులపై ఇంకా కొనసాగుతుండటం దురదృష్టకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో దళితులపై హత్యలు అత్యా చారాలు, దాడులు పెరిగిపోతున్నాయి. ఇది చట్ట పాలనపై మచ్చబారేలా చేస్తోంది. కేంద్రం, రాష్ట్రం కలసి తక్షణమే బాధ్యుల పై చర్యలు తీసుకోవాలి అని ఎంపీ వంశీ కృష్ణ గారు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన దళిత సంఘాల నాయకులతో సమావేశమై, భవిష్యత్ లో చట్టపరమైన పోరాటాలకు మద్దతు ప్రకటించారు.

## బొగస్ పత్రలతో భూమి కబ్జా చేసిన వారిపై పిర్యాదు

**(ప్రజాతీర్పు ప్రతినిధి :కొత్తపల్లి )**

కొత్తపల్లి మండలం బద్దిపల్లి గ్రామంలో తన ఐదు ఎకరాల ముప్పిగుంటల వ్యవసాయ భూమిని కబ్జా చేసారని బాధితుడు రాచామల్ల లక్ష్మారెడ్డి కబ్జా దారులపై పోలీసులకు పిర్యాదు చేసాడు..పూర్తి వివరలలోకి వేలితే... బద్దిపల్లి గ్రామంలో తన తండ్రి రాచమల్ల మల్లారెడ్డి పేరున ఉన్న సర్వే నంబర్ 309/సి లొ ఐదు ఎకరాల ముప్పై గుంటల భూమిని అదే గ్రామానికి చెందిన రాచమల్ల సతీష్ రాచమల్ల రాజశ్రీ ర్యాకం రాగయ్య లు కలిసి తన తండ్రి మల్లారెడ్డి సంతకాన్ని ఫార్జరీ చేసి తప్పుడు పత్రాలు సృష్టించి తన భూమిని కబ్జా చేసి బెదిరిస్తున్నారాని బాధితుడు రాచమల్ల లక్ష్మారెడ్డి వాపోయాడు గతంలో జీవనోపాడదికి బొంబాయిలొ ఉన్నానని అదే ఆదనుగా బావించిన కబ్జాదారులు తన భూమిని ఎలాగైనా తస్కరించాలని పతకం ప్రకారం కబ్జా చేసి తనను బెదిరిస్తున్నారని ఈ విషయంలో అధికారులు తనకు న్యాయం చేయాలని బాధితుడు రాచమల్ల లక్ష్మారెడ్డి కోరుతున్నాడు

# మాదకద్రవ్యాల మహమ్మారిని తరిమికొడదాం

- డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రముఖ విద్యావేత్తడాక్టర్ కాంపల్లి శంకర్
- అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగ మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం
- కళాశాలలో విద్యార్థులు, అధ్యాపకుల చేత ప్రతిజ్ఞ




**మంచిర్యాల జిల్లా ప్రజాతీర్పు ప్రతినిధి వి వెంకటేష్ జూన్ 26**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రపంచ మానవాళిని పట్టిపీడిస్తున్న మాదకద్రవ్యాలు అనే మహమ్మారిని తరిమికొడదామని బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రముఖ విద్యావేత్త డాక్టర్ కాంపల్లి శంకర్ పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగ మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం-2025 ని పురస్కరించుకొని గురువారం బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాలలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. కళాశాలలో పనిచేస్తున్న అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులతో కలిసి మదకద్రవ్యాలను తరిమికొడదాం అంటూ ప్రతిజ్ఞ చేశారు.

**మత్తుతో జీవితాలను చిత్తు చేసుకోవద్దు**

ఊర్లకు ఊర్లను కుటుంబాలకు కుటుంబాలను నాశనం చేస్తున్న మాదకద్రవ్యాలను వినియోగించడం నేరమని ప్రిన్సిపాల్ అన్నారు. క్షణికమైన మత్తు కోసం జీవితాలను చిత్తు చేసుకోవద్దని సూచించారు. విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నతమైన భవిష్యత్తును పొందాలని పిలుపునిచ్చారు. అధ్యాపకులు విద్యార్థులకు మంచి విద్య నేర్పించడం తో పాటు వారి భవిష్యత్తుకు బాటలు వెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రముఖ విద్యావేత్త డాక్టర్ కాంపల్లి శంకర్ వైస్ ప్రిన్సిపల్ మేడ తిరుపతి అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అధ్యాపకులు, కార్యాలయ సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారనీ యాంటీ నార్కోటిక్ డ్రగ్ కోఆర్డినేటర్ డాక్టర్ ప్రవీణ్ కుమార్ బొంకూరి తెలిపారు

## సంగారెడ్డి కలెక్టర్ తో వివిధ అంశాలపై చర్చ ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**పఠాన్ చేరు ప్రజాతీర్పు ప్రతినిధి**

పటాన్చెరు నియోజకవర్గానికి నూతనంగా మంజూరైన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల భవనాల నిర్మాణం కోసం భూమి కేటాయించాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావిణ్యను పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి కోరారు. గురువారం సాయంత్రం సంగారెడ్డి లోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ తో ఎమ్మెల్యే జిఎంఆర్ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా వివిధ అంశాలపై కలెక్టర్ తో చర్చించారు. ప్రధానంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు కోసం ప్రభుత్వం ఇటీవల 200 కోట్ల రూపాయలు మంజూరు చేసిందని తెలిపారు. స్కూల్ ఏర్పాటు కోసం పటాన్చెరు రెవెన్యూ పరిధిలోని పోచారం గ్రామ పరిధిలో గల సర్వే నంబర్ 69లో 20 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని ఆమె దృష్టికి తీసుకెళ్లారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ తోపాటు పాలిటెక్నిక్ కళాశాలకు శాశ్వత భవనం కోసం ఇదే సర్వే నంబర్ లో భూమిని కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే పాలిటెక్నిక్ కళాశాల తరగతుల కోసం తాత్కాలిక ప్రాతిపదికన పటాన్చెరు పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేశామని తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరం లోపు భవన నిర్మాణాలు పూర్తయితే విద్యార్థులకు సౌకర్యవంతంగా ఉంటుందని తెలిపారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కోసం ప్రభుత్వం ఇప్పటికే 200 కోట్ల రూపాయలు నిధులు కేటాయించడంతో భూమి కేటాయించిన వెంటనే పనులు ప్రారంభించవచ్చని పేర్కొన్నారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ ప్రావిణ్య త్వరలోనే భూమి కేటాయింపులపై నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## ప్రణవ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన టీ.ఎస్.పి.ఎ స్టేట్ సెక్రెటరీ..

- పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన ప్రణవ్....
- విద్యావ్యవస్థను మరింత బలోపేతం చేస్తాం



**(ప్రజా తీర్పు ప్రతినిధి జమ్మికుంట): జూన్:26: గురువారం:**

జమ్మికుంట పట్టణ పరిధిలోని (15).వ వార్డుకు చెందిన తెలంగాణ రాష్ట్ర స్కూల్ పేరెంట్స్ అసోసియేషన్ సెక్రటరీ పాతకాల సదానందం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నానని తెలిపారు.ప్రభుత్వం విద్యా వ్యవస్థపై నమ్మకం కలిగేలా కృషి చేస్తుందని,విద్యావ్యవస్థ బలోపేతానికి మరింత కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జమ్మికుంట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్,ఇల్లందకుంట దేవస్థాన మాజీ చైర్మన్ దేశిని కోఠి,బోగంపాడు మాజీ సర్పంచ్ తిరుపతి రెడ్డి,(15).వ వార్డు ఇంచార్జి పాథకాల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## లా సెట్ లో ఉత్తమ ర్యాంకర్లను సన్మానించిన టి.పి.టి.ఎల్.ఏ. ప్రెసిడెంట్...!



**(ప్రజా తీర్పు ప్రతినిధి జమ్మికుంట): జూన్: 26: గురువారం:**

జమ్మికుంట : బుధవారం ప్రకటించిన టీ.జీ .లాసెట్ -(2025) సంవత్సరంలో ఉస్మానియా యూనివర్సిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎంట్రన్స్ ఫలితాలలో జమ్మికుంట ప్రాంతానికి చెందిన గార్డియన్ స్కూల్ ప్రిన్సిపాల్ మహమ్మద్ అంకుష్ ,స్రవంతి కాలేజ్ లెక్చరర్ అన్నెబోయిన రాజేందర్ లు, ఉత్తమ ర్యాంక్ లు సాధించినందుకు గాను గురువారం రోజున.టి.పి.టి.ఎల్.ఏ. ప్రెసిడెంట్ ఎం.ఏ .రహమాన్ వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రహమాన్ మాట్లాడుతూ... రానున్న రోజుల్లో ఉత్తమ లాయర్లుగా ఎదిగి పేద మధ్యతరగతి ప్రజలకు సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు స్వప్న, మమత, శ్రీవాణి, శ్రీలత, రేణుక, అనూష, మాలతి తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## ఆటో ప్రమాదంలో మరణించిన చిన్నారి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**మంచిర్యాల జిల్లా ప్రజాతీర్పు ప్రతినిధి వి వెంకటేష్ జూన్ 26**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణం సుభాష్ నగర్ కు చెందిన 1 వ తరగతి చదువుకునే చిన్నారి ఇటీవల దురదృష్టవశాత్తు ఆటో ప్రమాదంలో మరణించగా ఈరోజు వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన వారి జరిగిన అన్యాయాన్ని ఎవరు పూర్చలేనిదని ఆ దేవుడు వారికి మనో ధైర్యాన్ని ప్రసాదించాలని బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ఆకాంక్షించారు

## దుర్గాభవానీ అమ్మవారికి విశేష హారతులు, ప్రత్యేక పూజలు

**పుదీనా మాలలతో అలంకరణ**



**( వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో కరీంనగర్ జూన్ 26 )**

కరీంనగర్ నగునూర్‌లోని శ్రీదుర్గాభవానీ ఆలయంలో జరుగుతున్న ఆషాడమాసం శాకంబరీ ఉత్సవాలలో భాగంగా తొలిరోజు గురువారం శ్రీదుర్గాభవానీ అమ్మవారిని పుదీనా మాలలతో అలంకరించారు. అమ్మవారికి ఆలయ పూజరులు విశేష హారతులు, ప్రత్యేక పూజలను ఘనంగా నిర్వహించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని ఒడిబియ్యం, చీరెసారె సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ పూజల్లో ఆలయ ఫౌండర్ చైర్మెన్ వంగల లక్ష్మన్, ఆలయ కమిటి సభ్యులతోపాటు భక్తులు పాల్గోన్నారు.

## చెత్తను రీసైకిల్ చేసి వస్తువులను తయారు చేయడం భేష్



**(ప్రజా తీర్పు ప్రతినిధిజమ్మికుంట): జూన్ :26:**

చెత్త చెత్త కాదు.. చెత్తను రెడ్యూస్ చేయండి.. అంటూ మున్సిపల్ వాహనాల ద్వారా పట్టణ ప్రజలకు తెలిసేలా చెప్పడంతో, పట్టణంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఆది గమనించి, చెత్త నుండి వస్తువులను తయారు చేసి అందరిని ఆకట్టుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం ప్రతి మున్సిపాలిటీ పరిధిలో (100)రోజుల ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా, గురువారం మునిసిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ బాలుర పాఠశాలలోని విద్యార్థిని, విద్యార్థులు చెత్త నుండి వస్తువులను తయారు చేసి అందరినీ ఎంతగానో ఆకట్టు కున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ అయాజ్ మాట్లాడు తూ.... పట్టణ ప్రజలు చెత్తను ఆరుబయట వేయకుండా ఉండేందుకు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని, నేడు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు చెత్తను ఏ విధంగా వాడుకో వాలో,చేసి చూపించారు. మార్పు మన నుండి మొదలు కావాలని, ఆ మార్పు అభివృద్ధికి ముందుడుగు అని అన్నారు. ఈ సందర్భంగా ( 45 )మంది విద్యార్థులు చెత్తతో వస్తువులను తయారు చేయగా, అత్యంత ప్రతిభ కనబర్చిన విద్యార్థులలో ముగ్గరికి ,బ్యాగులు బహూకరించారు, మిగిలిన వారికి పెన్నులను, అందజేశారు. ఈ మార్పు మనందరిలో రావాలని, చెత్తను రెడ్యూస్, రియూజ్ , రీసైకిల్, చేయవచ్చని తెలిపారు. పట్టణంలోని ప్రజలు చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా ఇంటికి వచ్చే వాహనాలకు అందించాలని తెలిపారు. గురువారం రోజున మున్సిపాలిటీ పరిధిలోని పాత వ్యవసాయ మార్కెట్ సమీ పంలో చెత్తను రోడ్లపై వేసిన ప్రాంతాన్ని పూర్తిగా శుభ్రం చేసి అక్కడ గార్బేజ్ వల్నరబుల్ పాయింట్ గా ఏర్పాటు చేసి ముగ్గులు వేసి ప్రజ లకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ శాని టరీ ఇనస్పెక్టర్ మహేష్, సదానందం, శ్రీకా ంత్, శ్రీనివాస్, బాయ్స్ హైస్కూల్ హెడ్ మాస్టర్ సదానం దం, పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.



## అర్హులైన అందరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి

### బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు ఖమ్మం వెంకటేశం,మండల శాఖ అధ్యక్షుడు జాలిగాం రమేష్

(ప్రజాతీర్పు ప్రతినిధి కోహెడ జూన్ 26 )

ఇందిరమ్మ ఇండ్లకు అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు మంజూరు చేయాలని భారతీయ జనతా పార్టీ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం సిద్దిపేట జిల్లా కోహెడ ఎంపిడిఓ కార్యాలయం వద్ద బిజెపి కోహెడ మండలశాఖ నేతృత్వంలో ప్లకార్డులతో నిరసన ప్రదర్శన చేశారు. అనంతరం ఎంపిడిఓ అందుబాటులో లేకపోవడంతో మండల పరిషత్ జూనియర్ అసిస్టెంట్ సంపత్ కు అర్హులైన కొంతమంది జాబితా పేర్లతో పాటుగా వినతిపత్రం సమర్పించారు. బిజెపి పార్లమెంట్ కార్యాలయం అదేశాలమేరకు మండల అధ్యక్షుడు జాలిగం రమేష్ నేతృత్వంలో మండలంలోని 27 గ్రామాల్లో పైలెట్ ప్రాజెక్ట్ గా పోరెడ్డిపల్లి మినహాయించి మిగిలిన 26.గ్రామాల్లో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ఇందిరమ్మ కమిటీలకు సంబంధం లేకుండా అధికారులే ఎంపిక చేయాలని ఎంపిడిఓ కార్యాలయం ముందు నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు ప్లకార్డులు చేతపట్టుకొని గ్రామసభల్లో అర్హులైన ఇందిరమ్మ జాబితాలో పేర్లు చదివిన ప్రతిఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కాంగ్రెస్ పార్టీ సానుభూతి పరులకు కాకుండా సొంతింటి కల నెరవేరకుండా ఉన్న ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని పెద్దఎత్తున నినాదాలు చేశారు.ఈ సందర్భంగా బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు ఖమ్మం వెంకటేశం మండల అధ్యక్షుడు జాలిగం రమేష్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో అసలైన అర్హులకు మంజూరు ఇవ్వలేదని ఆరోపించారు. అనర్హులు పార్టీ సానుభూతి పరులకే ఇండ్ల మంజూరు ఇచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే రాష్ట్ర మంత్రి పొన్న%శీ% ప్రభాకర్ అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాలిగం రమేష్ ఖమ్మం వేంకటేశం,తో పాటుగా పార్టీ శ్రేణులు పిల్లి నర్సయ్య మ్యాకాల రజినీకాంత్ రెడ్డి గుగ్గిళ్ల శ్రీనివాస్ చేను తిరుపతి మ్యాకాల చంద్రశేఖర్ రెడ్డి తూటి బాపురెడ్డి మ్యాకాల సురేందర్ రెడ్డి పెర్యాల సాగర్ రావు ఖమ్మం సతీష్, వేముల రమేష్ రామంచ రాంచంద్రరెడ్డి నరాల శ్రీకాంత్ నాగు అజయ్ బానోత్ సురేష్ నాయక్ కంది సత్యనారాయణ రెడ్డి బండ సుమన్ యాదవ్ ముంజ సాగర్ గౌడ్ జాలిగం అనిల్ ఎడమల రాజు రెడ్డి ఎదులపురం రాజు చారి జోగు చందు రాగుల మహేష్ జాలిగం సంపత్, అందవేని రాములు, పొన్నాల సాగర్ బింరెడ్డి లక్ష్మారెడ్డి బండారు సాయి అన్నాడి మధుసూదన్ రెడ్డి బత్తిని రమేష్ గౌడ్ చేను సంపత్ పెసరు శ్రీకాంత్ నేదునూరి సంపత్ పి శ్రీకాంత్ పెండ్యాల సంపత్ రెడ్డి మెండే సంపత్ బైరం అరవింద్ సంగ మహేష్ ఖమ్మం కౌశిక్ జాలిగం రాకేష్ ఏం రాజు పర్షి లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# యువత మత్తు పదార్థాలకు బానిసలుగా మారద్దు... భవిష్యత్తు తరాలకు ఆదర్శంగా ఉండాలి

- రామగుండము పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

మంచిర్యాల జిల్లా ప్రజాతీర్పు ప్రతినిధి వి వెంకటేష్ జూన్ 26




అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినం సందర్భంగా మత్తుపదార్థాల నిర్మూలన వారోత్సవాలలో భాగంగా రామగుండము పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి జోన్ రామగిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని %జీచీఖ% ఇంజనీరింగ్ కళాశాలలో విధ్యార్థులకు గురువారం అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి రామగుండము పోలీస్ కమిషనర్ ముఖ్య అతిధిగా పాల్గొని విద్యార్థులను ఉద్యేశిస్తూ మాట్లాడుతూ...మత్తు పదార్థాల వినియోగం ద్వారా నేడు యువత భవిష్యత్తు ప్రమాదంలో వుందని ఈ ప్రమాదం భారిన పడకుండా యువత అప్రమత్తంగా వుండాలని, క్షణికావేశంలో తాత్కాలిక ఆనందాల కోసం కొంతమంది వలన మత్తు పదార్థాలకు అలవాటు పడినట్లయితే భవిష్యత్తు జీవితం నాశనం అయిపోతుంది. ప్రస్తుత సమాజంలో ప్రస్తుత విద్యార్థులు,యువత నాయకులు భవిష్యత్తు తరాల వారు మీరు చేసే పనులను బట్టి మిమ్మల్ని వారు ఆదర్శంగా తీసుకుంటారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండి మీ లక్ష్యం కోసం ప్రయత్నం చేసినప్పుడు మీరు సాధించాల్సిన, అనుకున్న స్థాయి తప్పకుండా వస్తుందన్నారు. కొంతమంది ఉన్నత స్థానంలో ఉన్నటువంటి ఇన్స్టిట్యూట్లో లోని యువత విద్యార్థులను లక్ష్యంగా చేసుకొని డ్రగ్స్ ,గంజాయి ,ఇతర మత్తు పదార్థాలను అలవాటు చేస్తు ఉంటారు ఎందుకంటే ఇలాంటి గొప్ప ఇన్స్టిట్యూషన్లు చదివిన విద్యార్థులు యువతే చెడు అలవాట్లకు బానిసలు గా మారారు . అనే విషయం సమాజంలోకి వెళ్తే మిగతావారు కూడా చెడు వ్యసనాలకు అలవాటు పడతారరు చెడు కు ఆకర్షితులు అవతారు అనే ఉద్దేశ్యంతో టార్గెట్ చేస్తారు అందువలన ఇలాంటి మంచి ఇన్స్టిట్యూషన్లు చదివిన విద్యార్థులకు మత్తు పదార్థ వలన కలుగు నష్టాలపై అవగాహనా కల్పించాలనె ఉద్దేశ్యం తో ఈరోజు ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది అన్నారు. ఈ సమాజంలో బాధ్యత గల పౌరుడిగా ప్రతి ఒక్కరికి బాధ్యత ఉంది. మీకు ఎలాంటి చెడు అలవాట్లు లేక పాయిన మీ చుట్టుపక్కల వారు ,మీ బంధువులు , అలాగే మీ తోటి మిత్రులు గంజాయిని సేవిస్తున్నట్లయితే మత్తు పదార్థాల వినియోగం ద్వారా నష్టాలపై వారికి అవగాహన కల్పించాలి వారిని మనిపించే ప్రయత్నం చేయాలి, వారి లో మార్పు రాలేదు అంటే పోలీస్ వారికీ సంచారం అందించాలి. లేని పక్షంలో సమాజం లొం ఒకరిగా ఉన్న మనం కూడా ఇబ్బందులు పడాల్సి వస్తుంది అన్నారు మిమీ ప్రాంతాలలో ,చుట్టూ ప్రక్కలలో ఎక్కడ్కెనా మత్తు పదార్థాలు సేవిస్తున్నా, రవాణా, విక్రయాలు పాల్పడుతున్నా.ఎవరైన మత్తు పదార్థాలు అమ్మినా, స్థానిక పోలీస్ వారికీ సమాచారం అందించడం ద్వారా వారిపై చట్టపరమైన తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని, సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా వుంచబడుతాయని, మనందరం కలిసి గంజాయి రహిత కమిషనరేట్ గా మారుద్దామని పోలీస్ కమిషనర్ తెలిపారు. అనంతరం మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా విద్యార్థులతో ప్రమాణం చేయించడంతో పాటు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన వాల్ పోస్టర్లను పోలీస్ కమిషనర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డిసిపి కర్ణాకర్, గోదావరిఖని ఏ సి పి ఎం రమేష్, మంథని సీఐ రాజు, గోదావరిఖని టూ టౌన్ ఇన్స్పెక్టర్ ప్రసాదరావు, రామగిరి ఎస్సై శ్రీనివాస్, దివ్య, మంథని ఎస్ఐ రమేష్, ముత్తారం ఎస్సై సురేష్, నార్కోటిక్ సబ్ ఇన్స్పెక్టర్ రాజేష్, ప్రిన్సిపాల్ డాక్టర్ పి. విష్ణు వర్ధన్ విద్యార్థులు ప్రొఫెసర్ పాల్గొన్నారు

## సమాజం లో మార్పు, చైతన్యం కోసం ఏబిజిపి

(వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో కరీంనగర్ జూన్ 26 )

సమాజంలో మార్పు, చైతన్యం కోసం అఖిల భారతీయ గ్రాహక్ పంచాయత్ నిరంతరం పనిచేస్తుందని ఏబిజిపి రాష్ట్ర కార్యదర్శి బి.చంద్రశేఖర్ తెలిపారు. ఏబిజిపి కరీంనగర్ జిల్లా కార్యవర్గ సమావేశం గురువారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన ఆయన మాట్లాడుతూ సమాజ శ్రేయస్సు కోసం ప్రతి ఒక్కరూ ఆలోచించాలన్నారు. నేటి సమాజంలో యువత మత్తు పదార్థాలకు అలవాటు పడకుండా అవగాహనా సదస్సులు నిర్వహించడం, సైబర్, క్రైమ్ ల పైన అవగాహనా పెంపొందించడానికి ఏబిజిపి తగిన కార్యచరణతో ముందు సాగాలని తెలిపారు.రైతులకు విత్తనాలు, పేస్టిసైడ్స్ కొనుగోలు సమయంలో చూసుకోవాల్సిన అంశాలను తెలపాలని సూచించారు. ఆన్లైన్ గేమింగ్ లపైన అవగాహనా సదస్సులు చేపట్టాలని, ప్రజలను చైతన్యం చేసే దిశగా కార్యక్రమాలు నిరంతరం కొనసాగించాలని సమావేశంలో చర్చించారు. అనంతరం జూన్ 8వ తేదీన జరిగిన రాష్ట్ర సర్వసభ్య సమావేశ వివరాలు రాష్ట్ర కార్యదర్శి బి. చంద్రశేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాగమల్ల సురేష్, జిల్లా బాధ్యులు నలువాల రాజేందర్ సురభి శ్రీధర్ సత్యనారాయణ రావు హరి ప్రసాద్ తిప్పర్తి శ్రీనివాస్ రాజశేఖర్ మణితేజ అశోక్ రెడ్డి విష్ణు తదితరులు పాల్గొన్నారు.





## అయ్య బాబోయ్.. లయ కూతురిని చూశారా.. ?



సహజమైన యాక్టింగ్... చక్కని చిరునవ్వుతో జనాల హృదయాలను గెలుచుకుంది. భద్రం కొడుకో సినిమాతో బాలనటిగా సినీరంగంలోకి అడుగుపెట్టిన లయ.. పెళ్లి తర్వాత సినిమాలకు దూరమయ్యింది. ప్రస్తుతం తన ఫ్యామిలీతో కలిసి అమెరికాలో నివసిస్తుంది లయ.పెళ్లి తర్వాత సినిమాలకు దూరమైన లయ.. అమెరికాలో ఐటీ జాబ్ చేస్తూ బిజీగా ఉండిపోయింది. ప్రస్తుతం లయ షేర్ చేసిన ఫ్యామిలీ ఫోటోస్ అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. శ్లోక ఇదివరకు రవితేజ నటించిన అమర్ అక్బర్ ఆంటోని చిత్రంలో చైల్డ్ ఆర్టిస్టుగా కనిపించింది. ఆ తర్వాత మరో సినిమా చేయలేదు. ప్రస్తుతం ఆమె బాలయ్య నటిస్తున్న అఖండ 2 చిత్రంలోనూ కనిపించనున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి.

## ఇలా చేస్తే రష్మికను కలిసే ఛాన్స్.. చాలా ఈజీ గురూ..



స్టార్ హీరోయిన్ రష్మిక మందన్న వరుస విజయాలతో దూసుకుపోతుంది. కన్నడ ఇండస్ట్రీ నుంచి వచ్చిన ఈ ముద్దుగుమ్మ తక్కువ సమయంలోనే టాలీవుడ్ లో తోప్ హీరోయిన్ గా మారిపోయింది. చలో సినిమాతో టాలీవుడ్ లోకి అడుగుపెట్టిన రష్మిక తొలి సినిమాతోనే మంచి విజయాన్ని అందుకుంది. ఆతర్వాత గీతగోవిందం సినిమాతో మరో హిట్ ను తన ఖాతాలో వేసుకుంది. ఇలా వరుసగా సినిమాలు చేస్తున్న క్రమంలోనే సూపర్ స్టార్ మహేష్ బాబు సరసన నటించే అవకాశం అందుకుంది. మహేష్ అనిల్ రావిపూడి కాంబోలో వచ్చిన సరిలేరు నీకెవ్వరూ సినిమాలో హీరోయిన్ గా చేసింది. ఈ సినిమా బ్లాక్ బస్టర్ అయ్యింది. ఆతర్వాత పుష్ప సినిమాతో పాన్ ఇండియా స్టార్ అయ్యింది. కేవలం తెలుగులోనే కాదు తమిళ్, హిందీ భాషల్లోనూ సినిమాలు చేసి సక్సెస్ అయ్యింది రష్మిక. ప్రస్తుతం మోస్ట్ వాంటెడ్ బ్యూటీగా మారిపోయింది ఈ చిన్నది. రీసెంట్ గా కుబేర సినిమాతో మరో విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది.. ఈ నేషనల్ క్రష్. అయితే రష్మికాకు ఉన్న ఫ్యాన్ బేస్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. రష్మికకు డై హార్ట్ ఫ్యాన్స్ ఉన్నారు. అయితే రష్మికాను కలవాలని చాలా మంది అభిమానులు ఎదురుచూస్తుంటారు. తాజాగా తనకు కలవడానికి ఓ క్రేజీ అఫర్ ఇచ్చింది రష్మిక. నేనే నేరుగా మీ వద్దకు వచ్చి కలుస్తాను అని చెప్తుంది ఈ చిన్నది. తాను వచ్చి కలవాలంటే తాను చెప్పిన పని చేయాలి అని అంటుంది.



## శివుడి దయతో ఈ శుక్రవారం నాది అవుతుంది

"'కన్నప్ప' కథ కల్పితం కాదు. ఇది మన చరిత్ర. మన మధ్య జీవించిన మనలాంటి ఓ వ్యక్తి కథ. 'కన్నప్ప'కు ఇప్పటివరకూ లక్షకు పైగా టికెట్లు తెగాయి. ఇంతటి స్పందనకు కారణం ఆ శివుడే. ఇప్పుడంతా 'కన్నప్ప'ను చూడాలని కోరుకుంటున్నారు. అందుకే సినిమా చూడటం కుటుంబాలకు భారం కాకూడదని టికెట్ రేట్లను కూడా మేం పెంచడం లేదు. ఏపీలో మాత్రం కొన్ని చోట్ల పెంచాం. కన్నప్ప కోసం మా టీమ్ పడిన కష్టాన్ని జీవితాంతం మరిచిపోలేను. ఇక ప్రభాస్‌కి అయితే.. నేను జీవితాంతం రుణపడి ఉంటా. నేనూ నా తండ్రితో పాటు నా నలుగురు పిల్లలూ ఈ సినిమాలో నటించాను. ఓ తండ్రిగా నా పిల్లల్ని తెరపై చూసుకోవడం కూడా ఓ గొప్ప అనుభూతి. తెలుగుతోపాటు, కేరళ, కర్నాటకలోనూ పెద్ద ఎత్తున ఈ సినిమా విడుదల అవుతున్నది. ఈ సినిమా పది వారాల వరకూ ఓటీటీలో రాదు' అని మంచు విష్ణు చెప్పారు.

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020